RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.


Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 36 పేజీలు: 08 సోమవారం 21 జులై 2025

# హైదరాబాద్ అందరినీ ఆహ్వానిస్తోంది

## జాతీయ భాషపై చర్చ వేళ..




ప్రజా గొంతుక డెస్క్ దేశవ్యాప్తంగా జాతీయ భాషపై తీవ్ర చర్చనీయాంశంగా మారిన వేళ సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు.మహారాష్ట్రాలో మరాఠీ, కర్ణాటకలో కన్నడ, తమిళనాడులో తమిళం నేర్చుకోవాలని ఆయా ప్రాంతాల్లో ఇతర భాషలు మాట్లాడే వారిపై ఆందోళనకు దిగుతున్న విషయం తెలిసిందే. భాషల మధ్య చర్చలు జరుగుతుండగా తెలంగాణకు భాష, కులం, మతం సంబంధం లేకుండా ఎవరైనా రావొచ్చు అనే సంకేతాలను తెలంగాణ ప్రభుత్వం ఇస్తోంది. తాజాగా తెలంగాణ రైజింగ్-2047 పేరుతో వివిధ భాషల లిపితో కూడిన తెలంగాణ మ్యాప్ ఫోటో నెట్టింట వైరల్‌గా మారింది. అందులో తెలుగు హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, తమిళం, కన్నడ, ఫ్రెంచ్, స్పానిష్, జపనీస్ వంటి వివిధ దేశాలలోని భాషలతో 'స్వాగతం' అని రాసి ఉంది. 'హైదరాబాద్ అందరినీ ఆహ్వానిస్తోంది' అని పోస్టర్ టైటిల్‌తో పాటు తెలంగాణ రైజింగ్ -2047 లోగో, సీఎం రేవంత్ రెడ్డి ఫోటోతో పోస్టర్ విడుదల అయింది.లేబర్, ట్యాలెంట్ అనేది భాషపై ఆధారపడి ఉందని, ఆర్థిక అభివృద్ధే అవసరమని సీఎం రేవంత్ అర్థం చేసుకున్నారని ట్వీట్‌లో పేర్కొన్నారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఎక్స్ వేదికగా ఆ ట్వీట్‌ను రీ ట్వీట్ చేస్తూ ఆసక్తికర పోస్ట్ చేశారు. మొదట అంకిత్ కుమార్ అవస్థి యూజర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ, హైదరాబాద్ ఎల్లప్పుడూ దేశమే కాదు ప్రపంచంలోని ప్రతి ప్రాంతం నుంచి వచ్చిన ప్రజలందరినీ స్వాగతించడానికి సిద్ధంగా ఉందని సీఎం పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్‌పై నెటిజన్లు ప్రశంసించారు.



# నేటి నుంచే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

ప్రజా గొంతుక డెస్క్ పాకిస్తాన్ ఉగ్రవాదుల భరతం పట్టేందుకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సహా కీలక అంశాలపై పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చర్చించడానికి సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టంచేసింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. ఆగస్టు 21వ తేదీ వరకు కొనసాగుతాయి.



# ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించుకుందాం

ప్రజా గొంతుక డెస్క్ ఏ భాషలో అయినా మాట్లాడండి.. ఏ దుస్తులైనా ధరించండి.. ఏ ఆహారమైన తీసుకొండి.. ఒకరి సంస్కృతిని ఒకరు గౌరవించుకుందామని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.రండి ఆంధ్రప్రదేశ్ నిర్మించుకుందామని ఆయన పిలుపు నిచ్చారు. తన ఎక్స్ ఖాతా వేదికగా మంత్రి నారా లోకేష్ ఆదివారం స్పందించారు




# ఎంఎల్ఎపై దాడికి యత్నం

ప్రజా గొంతుక డెస్క్ కంటోన్మెంట్ ఎంఎల్ఎ శ్రీగణేష్‌పై పలువురు దుండగులు యత్నించారు. ఉస్మాని యా యూనివర్సిటీ పోలీసుస్టేషన్ పరిధిలోని మాణికేశ్వర్‌నగర్‌లో ఆదివా రం రాత్రి ఫలహారం బండి ఊరేగింపు సందర్భంగా ఘటన చోటుచేసుకుం ది.ఎంఎల్ఎ వాహనంపై 20మంది దాడికి యత్నించడమే కాకుండా గన్ మెన్ల వద్ద గన్‌లు లాక్కునేందుకు ప్ర యత్నించారని తెలిసింది. ఈ ఘటన పై ఎంఎల్ఎ శ్రీగణేష్ ఉస్మానియా యూనివర్సిటీ పోలీసుస్టేషన్‌లో ఫిర్యా దు చేశారు. గన్‌మెన్ల వద్ద గన్‌లు లా క్కునేందుకు దుండగులు యత్నించార ని ఫిర్యాదులో పేర్కొన్నారు

# హిందువుల పండుగలన్నింటికీ నిధులు

ప్రజా గొంతుక డెస్క్ పన్నులు కట్టేది మనం. బిల్లులు కట్టేది మనంసర్కారుకు ఖజానా చేకూర్చేది మనం. మరి మన ఆలయాల కోసం, బోనాల కోసం పైసలియ్యాలంటూ ప్రతి ఏటా బిచ్చమెత్తుకునే దుస్థితి మనకెందుకు?"అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు.తెలంగాణ బీజేపీ అధికారంలోకి వస్తే ఎవరినీ యాచించే అవసరమే లేకుండా బోనాల ఉత్సవాలతోపాటు హిందువుల పండుగలన్నింటికీ నిధులు కేటాయించి ప్రతి ఒక్క హిందువు గర్వించేలా ఉత్సవాలు నిర్వహిస్తామని ప్రకటించారు.





# నాలుగు రోజులు భారీ వర్షాలు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో రాగల నాలుగు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో భారీ వానలు పడుతాయని తెలిపింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 21 జులై 2025

# అమ్మవారి చల్లని చూపు అందరిపై ఉండాలి..



## పడమటి తండా గ్రామంలో బోనాల పండుగ

### డప్పుల దరువులు.... చిందులేసిన యువకులు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం పడమటి తండా గ్రామంలో... లింగ్యా నాయక్ %ఽ% మాజీ సర్పంచ్ అనిత రవి నాయక్ ఆధ్వర్యంలో... అమ్మవార్లకు పట్టు వస్త్రాలు ఉదయం 9 గంటల 30 నిమిషాలకు సమర్పించడం జరిగింది అనంతరం సాయంత్రం నాలుగు గంటల నుండి బోనాలు ప్రారంభమైతాయని లింగ్యా నాయక్ తెలియజేశారు.. లింగ్యా నాయక్ మాట్లాడుతూ.. అమ్మవారి చల్లని చూపు ప్రజలందరికీ ఉండాలని ఆషాడ మాస బోనాలు జాతరలో భాగంగా.. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.. ఈ యొక్క కార్యక్రమంలో.. మాజీ సర్పంచ్ అనిత రవి నాయక్, నేనెవత్ రాజు, ఇస్లావత్ రవి, సబవాత్ దేవుజా, సభావాత్ రవి, సభావాత్ రాములు, సబవాత్ తౌర్య, కాట్రవ హర్చాత్, కాట్రావత్ రాజు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందిలి




## ఘనంగా కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్

### నిమ్మల లక్ష్మారెడ్డి జన్మ దిన వేడుకలు



(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జులై:20నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం స్థానిక కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మా రెడ్డి జన్మ దిన వేడుకలు19.07.2025రోజున ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు

# సాగర్ ఎడమ కాలువకు నీటివిడుదల



(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్గొండ జిల్లా బ్యూరో: జూలై: 20 నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్జలాశయం నుండి ఎడమ కాలువకు సాగునీటిఅవసరాల కోసం నేడు ఎన్నెస్పీ అధికారులు నీటినివిడుదల చేశారు. ఎడమ కాలువ కింద సాగుకుముందస్తుగానే నీటి విడుదల చేయడంతో రైతులుహర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వందేళ్ల సిపిఐ పండుగకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి




ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర : వందేళ్ల సుదీర్ఘ పోరాటాల స్ఫూర్తితో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిస్కారం కోసం పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగవ హేమంతరావు కోరారు.సిపిఐ ఖమ్మం జిల్లా 23వ జిల్లా మహాసభలు రెండవ రోజు ముఖ్యఅతిధిగా హాజరైన భాగం హేమంతరావు మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కరంకోసం కమ్యూనిస్టు పార్టీ కృషి చేస్తోందన్నారు.సిపిఐది వందేళ్ల సుదీర్ఘ పోరాట చరిత్రలో భారీ నీటి ప్రాజెక్టుల నిర్మాణం, బ్యాంకుల విలీనం,ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటులో సిపిఐ కీలక పాత్ర పోషించిందని,అదే క్రమంలో పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ఎండగడుతూ ప్రజల పక్షాన పోరాడుతోందని అన్నారు. శత వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో 2025 డిసెంబర్ 26న జిల్లా వ్యాపితంగా జెండావిష్కరణలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు.ప్రతి గ్రామంలో బస్తీల్లో పెద్దఎత్తుల ఉత్సవాలు జరపాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



## సీఎం సహాయ నిధిని సద్వినియోగం

### చేసుకోవాలి: ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి.

(నల్గొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జూలై :20నల్లగొండ జిల్లా: నాగార్జునసాగర్ నియోజకవర్గం.తిరుమలగిరి(సాగర్) మండలం,రంగుండ్ల గ్రామపంచాయతీ పరిధి, పాశంవారి గూడెం గ్రామానికి చెందిన....పాశం పద్మ కు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 22,500 రూపాయల విలువ గల చెక్కును లబ్ధిదారుడికి అందజేసిన,నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూసీఎం సహాయ నిధిని పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవల్లి విజయేందర్ రెడ్డి, అనుముల మండలం తాజా మాజీ ఎంపీపీ సుమతి పురుషోత్తం, తిరుమలగిరి సాగర్ మండల మాజీ మండల అధ్యక్షుడు బివి రమణ రాజు,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,రంగుండ్ల తాజా మాజీ ఉపసర్పంచ్ బాబురావు నాయక్,సర్దార్ నాయక్, శ్రీనివాస్ నాయక్,సర్దార్,షేక్ జానీ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగాలమ్మ తల్లి బోనాల జాతర



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని మధిర మండలం వంగవీడు గ్రామంలో ప్రాచీనంగా కొనసాగుతున్న శ్రీ గంగాలమ్మ తల్లి బోనాల జాతర గ్రామ ప్రజల సమష్టిగా పాల్గొనటంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది.ఈ జాతరకు గ్రామ పెద్దలు నాయకులు యువత మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి గ్రామానికి ఎడతెరిపి లేని వానలు పడాలని పంటలు బాగా పండాలని సుఖసంతోషాలు కలగాలని ప్రార్థనలు చేశారు. ఈ జాతరను గ్రామ పెద్దలు, నాయకులు కలిసి పర్యవేక్షించారు. గ్రామ యువత స్త్రీమణులు చిన్నపిల్లలు అందరూ కలిసిమెలిసి భాగస్వాములయ్యారు. ప్రత్యేకంగా అమ్మవారికి అలంకరణలు పల్లకీ ఊరేగింపు బోనాల సమర్పణ నృత్యాలు హారతుల కార్యక్రమం నిర్వహించబడ్డాయి.కార్యక్రమం అనంతరం తీర్థ ప్రసాద వితరణ గ్రామస్థులకు నిర్వహించబడింది.గంగాలమ్మ తల్లి జాతర ప్రాముఖ్యత: గంగమ్మ తల్లి దేవతను నీటి తల్లి వ్యాధి నివారిణి గ్రామరక్షకురాలుగా పూజిస్తారు.ఆషాఢ మాసంలో బోనాలు సమర్పించడం ద్వారా వర్షాలు ఎటువంటి అంతరాయం లేకుండా పడాలనే ఉద్దేశంతో ఆరాధన చేస్తారు.ఇది ప్రకృతిని సంతృప్తి పరచే గ్రామీణ సంప్రదాయం వర్షాభావం రోగాలు అనుభవిస్తున్న కష్టాలను పోగొట్టేందుకు ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన పూజా విధానం.ఈ జాతరలో గ్రామస్తుల ఐక్యత భక్తి సంస్కృతి ప్రతిబింబించాయి గ్రామ పెద్దల నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామ సమైక్యతకు చిరునామా అయ్యింది.



# శుభకార్యానికి హాజరైన మండల కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం కృష్ణాపురం గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకులు డు కాపారపు బాలాజీ స్వప్న దంపతుల కుమార్ కుమారుడు లోచన కుమార్ నూతన వస్త్రాలంకరణ పంచ వేడుక కు హాజరై చిరంజీవులను ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మాజీ సర్పంచ్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ వేల్పుల చెంచయ్య ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలివేరు బుచ్చిరామయ్య మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవుల కిరణ్ కుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు పోచేపల్లి శంకర్రావు గ్రామ కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి నరసింహారావు వెంకట్రావు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోచేపల్లి సురేష్ యూత్ నాయకులు పోచేపల్లి గోపి కోట డేవిడ్ దూదేకుల జానీ సాకే దుర్గ పాముల విష్ణు తదితరులు పాల్గొన్నారు.




## బోనాల వేడుకల్లో పాల్గొన్న

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

ప్రజా గొంతుకకుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు డివిజన్ పరిధి పార్టీ నాయకులు,ప్రజల ప్రత్యేక ఆహ్వానాల మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గంలోని పలు డివిజన్, కాలనీలలో ఘనంగా జరిగిన ఆషాడ మాస బోనాల పండుగలో పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వేదంపండితుల ఆశీర్వచనల మధ్య శివశక్తుల శిగాలు, పోతరాజుల నృత్యాలు విక్షించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగకు నియోజకవర్గంలో అన్ని చోట్ల భారీ ఏర్పాట్లు జరిగాయాని కొనియాడారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవార్లనీ దర్శించుకుని సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, నియోజకవర్గంప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు, కాలనీవాసులు, భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## కొత్త బస్టాండ్ పక్కన శ్రీ లక్ష్మి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ పక్కన డాక్టర్ కాట్రవత్ గోపాల్ నాయక్ అధ్వర్యంలో శ్రీ లక్ష్మి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఘనంగా ప్రారంభించారు. అధునాతన వైద్య సదుపాయాలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఈ హాస్పిటల్ను ఏర్పాటు చేశారు.హాస్పిటల్ ప్రారంభోత్సవం సందర్భంగా డాక్టర్ గోపాల్ నాయక్కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించడమే తన లక్ష్యమని డాక్టర్ గోపాల్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ తులసి రామ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింహా గౌడ్, సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ సభ్యులు ఇస్లావత్ శ్రీను నాయక్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ అంగోత్ గోపాల్ నాయక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ వేడుకల్లో కొలన్ రాజశేఖర్ రెడ్డి



ప్రజా గొంతుకకుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో బోనాల పండుగ సందర్భంగా నిజాంపేట్, బాచుపల్లి లోని వివిధ అమ్మవారి దేవాలయాలకు ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలు ఎల్లప్పుడు సుఖ: సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నానన్న నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వరగాని వాసు, హరీష్, పి రమేష్, నారాయణ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, మురళీ కృష్ణ, దాసరి మహేష్, ప్రశాంత్ రెడ్డి, ఏవీ రెడ్డి, శివ, ఆది రెడ్డి, వేణు, విజయ్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ తల్లికి పట్టు వస్త్రాల సమర్పణ చేసిన ప్రభుత్వ విప్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- అలియాబాద్ దర్బార్ మైసమ్మ దేవస్థానంలో నిర్వహించిన పవిత్ర కార్యక్రమంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పాల్గొన్నారు. మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ “మైసమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, సమృద్ధి, ఆరోగ్యంతో కూడిన జీవితం చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ సలహాదారు హార్కర వేణుగోపాల్, రాష్ట్ర ఎస్సీ నాయకులు పులి అనిల్ కుమార్ హాజరయ్యారు. రాష్ట్ర, జిల్లా స్థాయి నేతలు, పూజారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని భక్తిపూరితంగా జరిపారు.

సోమవారం 21 జులై 2025

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ చేసిన వాక్యలను కండించిన కాంగ్రెస్ నేతలు



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద,ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు ముఖ్యమంత్రి మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యేపైన చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ... ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు,జి హెచ్ ఎమ్ సీ డివిజన్ అధ్యక్షులు, కార్పొరేషన్, మున్సిపాలిటీ అధ్యక్షులు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.....కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం చేస్తున్న అభివృధి పనుల ఓర్వలేక లేని పోనీ ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులకు త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు తొందర్లోనే ఉన్నాయని హెచ్చరించారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు మైనంపల్లి హనుమంత్ రావు ను అయన మోచేతి నీళ్లు త్రాగిన మీరు ఆయనని విమర్శించే స్థాయి మీకు లేదని తెలంగాణ ఉద్యమం చేసినపుడు మీ స్థాయి మరి యిప్పుడు మీ స్థాయి ఏంటి?వందల కోట్లు సంపాదించారని, అలాగే తెలంగాణ ఉద్యమ నాయకులకు మీరు చేసింది ఏమున్నదనిపదేళ్లు అధికారాన్ని అనుభవించి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి వ్యక్తిగతంగా చెరువులు,కుంటలు,ప్రభుత్వ స్థలాలు కబ్జాలు చేసి కోట్ల రూపాయలు దండుకుని నేడు ధనబలంతో ఊగిపోతూ కాంగ్రెస్ నాయకుల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సమాధానం కూడా అదే రీతిలో కాంగ్రెస్ కార్యకర్తలు చెప్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రావణ్ కుమార్ ముదిరాజ్, ఆల్ ఇండియా దళితసేన అధ్యక్షులు డా. అవిజె జేమ్స్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి 132 డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్,130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, 131డివిజన్ అధ్యక్షులు ఎండి జాకీర్ , 127 డివిజన్ అధ్యక్షులు పెరికె శివ,129 డివిజన్ అధ్యక్షులు సంతోష్ కుమార్ ముదిరాజ్,125 డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్ తదితరులు పాల్గొన్నారు.



## బోనాల పండుగ సందర్బంగా పలు డివిజన్ లలో సందర్శించిన భరత్ సింహా రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి రంగారెడ్డి నగర్ లో బోనాల పండుగ సందర్బంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, 28 చింతల్ డివిజన్ పరిధి వివేకానంద నగర్ లో బోనాల పండుగ సందర్బంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి129 సూరారం డివిజన్ పరిధి సాయిబాబా నగర్ లో బోనాల పండుగ సందర్బంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి,130 సుభాష్ నగర్ డివిజన్ పరిధి సూరారం కాలనీ,భవాని నగర్,రాజీవ్ గృహకల్ప,60 గజాలలో బోనాల పండుగ సందర్బంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి,131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి వెంకటేశ్వర నగర్, వాజపేయి నగర్, సంజీవయ్య నగర్,గణేష్ నగర్ మరియు చింతల్ సుదర్శన్ రెడ్డి నగర్ లలో బోనాల పండుగ సందర్బంగా ఆలయాల కమిటీల సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి,132 జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామం (మూడు గుళ్ళు), జీడిమెట్ల గ్రామం,కృష్ణ నగర్ లలో బోనాల పండుగ సందర్బంగా ఆలయాల కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.

## మూసాపేట్ చిత్తారమ్మ తల్లికి పూజలు చేసిన ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్క నాగరాజు



ప్రజా గొంతుక కూకట్పల్లిఆషాడ మాసం బోనాల పండగను పురస్కరించుకొని కూకట్పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ డివిజన్,మూసాపేట్ చిత్తారమ్మ తల్లి కి బోనం సమర్పించి అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి ఆశీర్వాదం పొందిన కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్క నాగరాజు. అనంతరం మాట్లాడుతూ.... అమ్మవారి దయ తో దేశ వ్యాప్తంగా వర్షాలు పడాలని, పాడి పంటలు పండాలని, అందరు బాగుండాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి గురజాల మల్లేష్, మూసాపేట్ సెక్టార్ సబ్ ఇన్స్పెక్టర్ గిరీష్ కుమార్,కోడిచర్ల అశోక్, కర్క లోహిత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ గ్రామంలో వేడుకగా బోనాల పండగ



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ గ్రామంలో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. గ్రామంలోని మహిళలు సంప్రదాయ వస్త్రధారణతో ప్రత్యేకంగా అలంకరించుకొని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. గ్రామ వీధులన్నీ బోనాల ఊరేగింపులతో మారుమ్రోగాయి. తాళం, డప్పులతో, పల్లకీతో అమ్మవారిని ఊరేగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు, యువత, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని పండుగ వేడుకలకు మరింత వైభవం చేకూర్చారు.ఈ వేడుకలు గ్రామ ప్రజల ఐక్యతకు, సాంస్కృతిక విలువల పరిరక్షణకు ప్రతీకగా నిలిచాయి. గ్రామస్థుల సహకారంతో ఎంతో సాంప్రదాయబద్ధంగా, శ్రద్ధతో బోనాల ఉత్సవం నిర్వహించడాన్ని అందరూ ప్రశంసించారు.



## రాహుల్‌కు రేవంత్ కోటి నజరానా

ప్రజా గొంతుక(హైదరాబాద్):బోనాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కీలక ప్రకటనతో పాతబస్తీ గర్వించిపోయింది. ప్రపంచాన్ని తరిచిన 'నాటు నాటు' పాటతో తెలంగాణ పేరు నిలబెట్టిన రాహుల్ సిప్లిగంజ్‌కు రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల నగదు బహుమతి ప్రకటించింది.రాహుల్ తాను సాధించిన ఘనతతో దేశానికే డియిల్, ప్రపంచానికి తెలుగు పాట గొప్పతనాన్ని చాటారని సీఎం కొనియాడారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం కోటి నజరానా ప్రకటించడం ద్వారా సాంకేతిక రంగాల్లో విశేష కృషిచేసిన కళాకారులను ప్రోత్సహించడమే లక్ష్యమన్నారు.గద్దర్ అవార్డుల వేడుకలో కూడా రాహుల్ పేరును ప్రస్తావించిన సీఎం... బోనాల వేడుకలను పురస్కరించుకుని అధికారికంగా ప్రకటన చేశారు.

స్వీయ ప్రతిభతో ఎదిగిన యువ గాయకుడు రాహుల్ తెలంగాణ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని అభిప్రాయపడ్డారు.

# పోతుగంటి వీరాచారి కి ఘన సన్మానం





ప్రజా గొంతుక న్యూస్, (జులై 20)సూర్యాపేట:హైదరాబాద్ లోని ఆర్టిసి క్రాస్ రోడ్ లో సిటీ కల్చరల్ సెంటర్ ఘంటసాల వేదికలో ఆదివారం మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ వి.డి. రాజగోపాల్ ఏర్పాటు చేసిన కవి సమ్మేళనంలో ముఖ్య అతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్ మాజీ ఉపకులపతి శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కవి సమ్మేళన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోసూర్యాపేట పట్టణానికి చెందిన కవి, రచయిత, సామాజిక కార్యకర్త, శ్రీ శ్రీ కళావేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షులు,భానుపురి సాహితీ వేదిక అధ్యక్షులు డా.పోతుగంటి వీరాచారి “భావితరాలకు బాసటగా నిలుద్దాం “ అనే శీర్షికతో కవితా పఠనం పలువురిని ఆకట్టుకున్నది వీరాచారిని ఈ సందర్భంగా పలువురు కవులు అభినందించారు.వి.డి.రాజగోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత కొలకలూరి ఇనాక్ పూర్వ ఉపకులపతి శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం చేతుల మీదుగా మెమోటో, శాలువాతో వీరాచారినీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కవి,సినీ గేయ రచయిత, ఆంధ్రప్రదేశ్ నంది పురస్కార గ్రహీత సాదనాల వేంకటస్వామి నాయుడు, రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్, ప్రముఖ కవి ఎ.యల్.కృష్ణారెడ్డి , కుసుమ %వ%ధర్మన్న కళాపీఠం అధ్యక్షురాలు డా.రాధా కుసుమ,డా.రవీంద్ర బాబు అరవా ఇరు తెలుగు రాష్ట్రాల డెబ్బై మందికి పైగా కవులు, డాక్టర్ కోదాటి అరుణ, కూకట్లపల్లి పోలయ్య, జే.వి కుమార్, యం.వి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా బేతెస్థ మినిస్ట్రీస్ 18 వ వార్షికోత్సవం

ప్రజా గొంతుక న్యూస్, (జులై 20): సూర్యాపేట: పట్టణంలోని ఖాసీంపేట నాలుగో వార్డు బేతెస్థ మినిస్ట్రీస్ 18 వ వార్షికోత్సవం బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులు పాస్టర్ రాజేష్ లివింగ్ హోప్ చర్చ్ హైదరాబాద్ పాల్గొని దేవుని వాక్యాన్ని బోధించారు. అనంతరం పాస్టర్ సిహెచ్ శ్యామ్ ప్రసాద్ సువార్త చర్చ్ కో ఆర్డినేటర్ ఆంధ్ర, తెలంగాణ, బిషప్ యం పి హెచ్ యస్ మోజెస్ బేతెస్థ మినిస్ట్రీస్ జ్యోతిర్మయుడు అద్భుత స్తుతి గీతాలు పాటల బుక్ ప్రతిష్ట చేసి ప్రారభించారు. అనంతరం వెయ్యి మంది భక్తులకు ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా మాట్లాడుతూ ఎన్నో శ్రమల మధ్యలో అన్నో అద్భుతాలు చేసి ఈ 18 సంవత్సరాలు కాపాడిన యేసు క్రీస్తు దేవాతి దేవునికి కృతజ్ఞతలు తెలియపర్చుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో చార్లెట్ హోం వ్యవస్థాపకులు జాటోత్ డేవిడ్ రాజు, సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్,పాస్టర్ గుగులోత్ బాలాజీ నాయక్, రెవ. ఏర్పుల క్రిస్టోఫర్,పాస్టర్ యం రూబెన్పాస్టర్ కొండేటి లాజర్,పాస్టర్ జీడీ సుందర్,పాస్టర్ వరికుప్పల మత్తయి, రెవ. బొక్క ఏలీయా రాజు, రెవ. డి. జాన్ ప్రకాష్,యడవెల్లి బిక్షం,యేసుపాదం, తీతు, పేతురు, యాకోబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## యూరియా మరియు అన్ని రకాల ఎరువులను రైతులుకి అందుబాటులో ఉంచాలి




ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండలంలో వందలాది ఎకరాలలో పత్తి ఇతర వాణిజ్య పంటలు రైతులు సాగు చేస్తున్నారు వారికి గత కొంతకాలంగా పంటలకు వెయ్యటానికి ఎరువులు సరైన టైంలో అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు ముఖ్యంగా మండలం యూరియా అందుబాటులో లేక ఆందోళన చెందుతున్నారు రైతుల అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని కొందరు ఇదే అదునుగా భావించి బ్లాక్ మార్కెట్ సృష్టించి ఎక్కువ రేట్లుకు ప్రైవేట్ డీలర్లు అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. రైతాంగానికి సరిపడా అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉండేటట్టుగా చూడాలని మండలంలో ఉన్న అన్ని షాపుల్ని, ముఖ్యంగా వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని కోరుతున్నాము ప్రభుత్వ విధానాల మూలంగా చివరికి ఎరువులు కూడా ఆధార్ కార్డుల ద్వారా తెచ్చుకునే దౌర్భాగ్య స్థితిని పాలకులు కల్పించారుశాస్త్రవేత్తలు మేధావులు ఎంత చెప్పిన వినకుండా ప్రభుత్వాలు ఒప్పందాలు సంతకాలు చేసుకోవడం మూలంగా దాని దుష్పరిణామాలు కళ్ళ ముందు కనపడుతున్నాయి రైతుల పంటలకు సరైన గిట్టుబాటు ధర లేక అవసరం లేకపోయినా ఒప్పందాల్లో భాగంగా విదేశాల నుండి పంటలు దిగుమతి చేసుకునే పరిస్థితులు రావడం కారణంగా భారతదేశంలో పండిస్తున్న పంటలకు ధరలు లేక రైతులు అప్పుల పాలై రుణాల భారంతో చివరికి ఆత్మహత్య చేసుకుంటున్న పరిస్థితి నెలకొని ఉన్నది మరొకపక్క అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం నిరుద్యోగం ప్రజా వ్యతిరేక సమస్యల నుండి బయటపడటానికి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక సుంకాల పేరుతో అనేక దేశాలపై ఒత్తిడి తెస్తున్నాడు వాటి ద్వారా వచ్చే ఆర్థిక ప్రయోజనాలు తన దేశంలో ఉన్న కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చే పనే తప్ప మరొకటి కాదని భారతదేశం కూడా అమెరికా ఒత్తిడికి లొంగకుండా ఉండాలని అట్లాగే దేశా ప్రజలకు నష్టం చేకూర్చే విధంగా వ్యవహరించవద్దని డిమాండ్ చేస్తున్నాం.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 21 జులై 2025



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ.

మద్దూరు మండలం::ప్రజాగొంతుక,ప్రతినిది::(ఏలూరి,బాలకృష్ణ) జులై: 20:సిద్ధిపేట జిల్లా, దూల్మిట్ట మండలం, జాలపల్లి గ్రామంలో జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డా,పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో నిరు పేద కుటుంబాలకు మంజూరు అయినటువంటి, ఇందిరమ్మ ఇండ్లకు ఆదివారం రోజున గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ మరియు బి.ఆర్.ఎస్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ చేయడం జరిగింది. ఈ శుభ సందర్భంలో లబ్ధిదారులు, మరియు గ్రామ ప్రజలు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు పార్టీ అభిమానులు, లబ్ధిదారులు, జాలపల్లి గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న.నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ.

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జూలై:20 నల్లగొండ జిల్లా: ఏ.ఆర్.సి.పంక్షన్ హాల్ మిర్యాలగూడ నందు.నాగార్జునసాగర్ నియోజకవర్గం...నిడమనూరు మండల కేంద్ర వాస్తవ్యులు.ఉన్నం పెద్ద వీరయ్య , మనమరాలు తన్వి, మనుమడు అద్విక్ రామ్ ల నూతన పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవంలో పాల్గొని, చిన్నారులను ఆశీర్వదించిన.నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీ తో పాటు.నిడమనూర్ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం,నిడమనూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీ ఉన్నం చిన్న వీరయ్య,మరియు మెరెడ్డి వెంకటరమణ,మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆకుల సతీష్ టీం



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ఆకుల సతీష్ వారి బృందం ఆధ్వర్యంలో వివిధ కాలనీలలో అమ్మవారి గుడులను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు ఆరోగ్యంగా, సుఖంగా ఉండాలని, రాష్ట్రానికి సమృద్ధి శాంతి చేకూరాలని అమ్మవారిని ప్రార్థించారన్నారు. బోనాల పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ... "తెలంగాణ రాష్ట్రంలో వరుస వర్షాలు కురుస్తున్న ఈ సమయంలో ప్రజల క్షేమం కోసం అమ్మవారిని ప్రార్థించడం మా బాధ్యతగా భావిస్తున్నామన్నారు. భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ పూజల్లో అనేక కాలనీల ప్రజలు పాల్గొని మాకు మద్దతుగా నిలిచారు" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్‌తో పాటు,నల్ల జై శంకర్ గౌడ్, పులి బలరాం, చందు, లానా, ముఖేష్, మురళి, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. పలువురు మహిళలు, యువత కూడా స్వచ్ఛందంగా పాల్గొని పండుగ వేడుకలను వైభవంగా జరిపారు.



## బోనాల వేడుకల్లో మాజీ డిసీసీ అధ్యక్షులు కేయం ప్రతాప్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్బోనాల పండుగ సందర్భంగాకుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జగద్గిరిగుట్ట, రంగారెడ్డి నగర్, గణేష్ నగర్,వెంకటేశ్వర నగర్, కుత్బుల్లాపూర్ గ్రామం తదితర ప్రాంతాలలో ఆలయ కమిటీ వారు, సంక్షేమ సంఘాల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ గౌడ్ హాజరై అమ్మవార్లను దర్శించుకుని,ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ... గ్రామ దేవతలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరినీ చల్లగా చూడాలని, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగించాలని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘంసభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం, జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు.

మద్దూరు,మండలం::ప్రజాగొంతుక,ప్రతినిది::(ఏలూరి,బాలకృష్ణ) జులై: 20:సిద్ధిపేట జిల్లా, మద్దూరు మండల కేంద్రంలో, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం, జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ లో, ఎం.పీ.హెచ్.డబ్ల్యూ లో 12 సీట్లు, మరియు సి.ఇ.సి లో 25 సీట్లు, ఖాళీగా ఉన్నాయని, మద్దూరు మండల, కె.జి.బి.వి స్పెషల్ ఆఫీసర్ యం.స్వప్న తెలియజేశారు. ఇందుమూలంగా కళాశాలలో చేరాలనుకునే విద్యార్థినులు తేద్ది22/07/2025 రోజు తక్షణమే అడ్మిషన్ తీసుకోబడును అని అన్నారు. అదేవిధంగ అడ్మిషన్ తీసుకునే విద్యార్థినులు తమ వెంట1)పదవ తరగతి టి.సి2).ఆధార్ కార్డు జిరాక్స్3).బ్యాంక్ అకౌంట్ జిరాక్స్4).పాస్పోర్ట్ సైజ్ ఫొటోస్5).బర్త్ సర్టిఫికెట్ జిరాక్స్ తీసుకురావాలని పేర్కొన్నారు.



## కర్బుజా కాయ మీద బోనం, అమ్మవారి అద్భుత చిత్రం





ప్రజా గొంతుకగజ్వేల్‌బోనాల పండగను పురస్కరించుకొని కర్బుజకాయమీద భక్తితో అమ్మవారు, అమావారి బోనం చిత్రించిన రామకోటి రామరాజు.అమ్మదయ ఉంటే అన్ని ఉన్నట్టే అని ఆషాడ మాసం చివరి ఆదివారం సందర్బంగా కర్బుజా కాయ మీద ఒక వైపు బోనం, మరో వైపు అమ్మ వారి అద్భుత చిత్రాన్ని భక్తితో తన కళా నైపుణ్యాన్ని ఉపయోగించి చిత్రించి ఆవిష్కరించి తన భక్తిని చాటుకున్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఊరు వాడా జరుపుకునే వేడుక అమ్మవారికి బోనం సమర్పించే పండుగే బోనాల పండుగ అన్నారు. అమ్మ వారి ఆశీస్సులు అందరిపై ఉండాలన్నారు. భగంతునికి మించిన సేవా ప్రపంచంలో మరొకటి లేదని గత 30 సంవత్సరాలనుండి అనేక చిత్రాలను చిత్రిస్తున్నానన్నారు.

# కరెన్సీ నోట్లపై "డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్"ఫోటో ముద్రించాలి

### 335వ వారం అంబేద్కర్ కు జ్ఞానమాల ముఖ్యఅతిథిగా జేరిపోతుల పరుశురాం మాదిగ



ప్రజా గొంతుక ప్రతినిధి మేడిపల్లి మండలం బోడుప్పల్,కరెన్సీపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఉత్తరాలు కార్యక్రమం ప్రారంభించినబోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 335వ ఆదివారం జ్ఞానమాల ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్.జేరిపోతుల పరశురాం పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించారు.ఈ సందర్భంగా పరుశురాం మాట్లాడుతూ భారతదేశానికి ప్రపంచంలోనే అతిపెద్ద మైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని భారత కరెన్సీ నోట్లపై ముద్రించాలని 2016 సంవత్సరం నుండి వివిధ రకాలుగా ఉద్యమిస్తున్నామని అందులో భాగంగానే భారత ప్రధాని నరేంద్ర మోడీకి ఉత్తరాలు రాస్తున్నామని అన్నారు.రాబోయే పార్లమెంటు సమావేశాల్లో కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రణ పై చర్చ జరగాలని, పార్లమెంట్లో బిల్లు ఆమోదించేలా కృషి చేస్తున్నామని అన్నారు.అనంతరం నత్తి మైసయ్య మాట్లాడుతూ మహాత్మా గాంధీ తో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోను కూడా కరెన్సీ నోట్లపై ముద్రించాలని భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుమారు 500 ఉత్తరాలను ప్రధానమంత్రికి పోస్ట్ చేశారు.అనంతరం 10 సంవత్సరాలుగా కరెన్సీ నోట్ల అంబేద్కర్ ఫోటో ముద్రించాలని గల్లి నుంచి ఢిల్లీ దాకా పోరాటం చేస్తూ విశేష కృషి చేస్తున్న డాక్టర్ జెరిపోతుల పరశురాం ను నత్తి మైసయ్య ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య,దుడ్డేల రామస్వామి ముదిరాజ్,రాపోలు శ్రీరాములు,గరుగుల యాకయ్య,చిల్ల అంజయ్య, బెక్కం శివ,సవరపు బయన్న తదితరులు పాల్గొన్నారు.



## కాలనీల సుందరీకరణానికి కృషి : నెమలిఅనిల్ కుమార్

ప్రజా గొంతుక ప్రతినిధి/ఉప్పల్ మల్లాపూర్ డివిజన్ నందు ఈరోజుకాంగ్రెస్ పార్టీ "బస్తీ బాట" కార్యక్రమంలో భాగంగా గ్రీన్ హిల్స్ కాలనీలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పర్యటించడం జరిగింది,కాలనీలో ఉన్న ప్రధాన సమస్యల గురించి తెలుసుకొని ఉన్నతాధికారులతో త్వరగా పరిష్కార మార్గాలు అందించాలని మాట్లాడడం జరిగింది. అలాగే ఇంకా చాలా రోజుల నుండిపరిష్కారం లేని సమస్యలకు నిధులు వెచ్చించడానికి, త్వరగా పనులు చేయడానికిఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారం తో ఉత్తమ కాలనీలుగా తీర్చిదిద్దడంతో పాటుసమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో గ్రీన్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త మల్లారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ దేవిరెడ్డి రంగారెడ్డి,అడ్వైసర్ శ్రీపాద సర్వేశ్వర్రావు,గ్రీన్ హిల్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులు నెమలి సత్తయ్య,గోవర్ధన్ రెడ్డి,మోసిన్ అల్తాఫ్,అశోక్,వరుణ్ రెడ్డి ,మోటె సురేష్ ,విజయ్ గౌడ్ ,హనుమంత్ ,పాపి రెడ్డి ,జహంగీర్ ,మధు రెడ్డి ,మేడ్చల్ మల్కాజ్గిరి %ాజ% సెల్ అడ్వైసర్ %ూ.+%.సుదర్శన్ ,మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి %ు%.శ్రీకాంత్ రెడ్డి ,సంయుక్త కార్యదర్శి %ు%.శ్రీనివాస్,మల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్ ,కోయలకొండ రాజేష్ ,శ్రీనివాస్ ,సాయి ,రఘు ,హరి ,రవి తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్న

### మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు



ప్రజా గొంతుక న్యూస్ /మదిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుభట్టి విక్రమార్క కష్టపడి కింద స్థాయి నుంచి ఈరోజు ఉప ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగారు నీలాగా విదేశాల్లోంచి ప్రజల సొమ్ముతో ఎదగలేదుకెసిఆర్, కేటీర్ మీరా హామీల గురించి మాట్లాడేది మీరిచ్చిన హామీ దళిత ముఖ్యమంత్రి ఎక్కడ మీరిచ్చిన హామీ దళిత బంధు ఎక్కడ మీరిచ్చిన హామీ బీసీ బందు ఎక్కడ మీరిచ్చిన హామీ ఇంటికొక ఉద్యోగం ఎక్కడ మీరిచ్చిన హామీ దళితులకు మూడు ఎకరాల భూమి ఎక్కడ మీరిచ్చిన హామీ పూర్తిస్థాయిలో రుణమాఫీ ఎక్కడ ఇలా చెప్పుకుంటూ పోతే మీ హామీలు పుస్తకాలు రాయొచ్చు అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రజలు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధి చెప్పారు.కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు ఈ తెలంగాణ రాష్ట్రంలో పాదయాత్ర చేసి ప్రతి పేదవాడి కష్టం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రధాన భూమిక పోషించిన ఉపముఖ్యమంత్రివర్యులు శ్రీ భట్టి విక్రమార్క పై నువ్వు చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి నువ్వు లేనిపోని బండాలు మాటలు మాట్లాడితే ఈసారి మా మధిర నియోజకవర్గ ప్రజలు కన్నెర్ర చేస్తే రాష్ట్రంలోనే నీ బి ఆర్ ఎస్ పార్టీ దిక్కు లేకుండా పోతుంది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# బోనాల సందడిలో మాజీ కార్పొరేటర్ అర్జున్



బడంగ్‌పేట్, జూలై20(మన సాక్షి గొంతుక ప్రతినిధి):బోనాల పండుగ వేళ పడంగ్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 28వ డివిజన్ పూల వనాల్లా ప్రకాశించింది. శ్రీనిలయ కాలనీ, శ్రీ మారుతి నగర్, మాతృ కాలనీ, జనప్రియ కాలనీల్లో అమ్మవారి బోనాలు ఆడంబరంగా నిర్వహించగా, ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ ఆకర్షణగా నిలిచారు. అర్జున్ స్థానికులతో కలిసి అమ్మవారి దర్శనం తీసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి కాలనీలో



ఆయన అందరితో మమేకమై, భక్తిశ్రద్ధలతో బోనాల జాతరలో పాలుపంచుకున్నారు. భవిష్యత్తులో సమగ్ర అభివృద్ధికి అమ్మవారి ఆశీస్సులు కోరుతూ ప్రజలకు ఆకర్షణీయ సందేశం ఇచ్చారు.ప్రతి కాలనీని సందర్శించిన అర్జున్,పండుగ సందర్భంగా శ్రీనిలయ, మారుతి నగర్, మాతృ కాలనీ, జనప్రియ టౌన్‌షిప్ లలో అమ్మవారి బోనాలు ఘనంగా నిర్వహించబడిన నేపథ్యంలో, అర్జున్ స్థానికులతో కలసి ప్రతి పూజా ఘట్టంలోనూ పాల్గొన్నారు. చిన్నారులు, మహిళలు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ వేడుకల్లో అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంగా నినాదాలు చేశారు. “అమ్మ ఆశీస్సులతో అభివృద్ధి మార్గం”ఈ సందర్భంగా మాట్లాడిన సూర్ణగంటి అర్జున్,బోనాలు మన సాంస్కృతిక ధారను గుర్తుచేస్తాయి. ప్రజల మధ్య బంధాన్ని బలోపేతం చేస్తాయి. అమ్మవారి ఆశీస్సులతో మా 28వ డివిజన్ అభివృద్ధి బాటలో ముందుకెళ్తోంది. ఈ పండుగ మాతో మనల్ని మరింత దగ్గర చేసింది” అని పేర్కొన్నారు పాల్గొన్నవారు:ఈ వేడుకల్లో కర్ణకోట నరేష్, అమడపురం రాజు గౌడ్, ఇంద్రకంటి శ్రీనివాస్ గౌడ్, గిరిబాబు, మేళ పవన్ కుమార్, హర్షవర్ధన్ రెడ్డి, కిట్టు, తిరుపతయ్య, నాగభూషణ్, నారీమల్ల శ్రీనివాస్, వేణు, సాయి రెడ్డి, రవీందర్ గౌడ్, రమేష్ బాబు, దేవిడ్, గిరి, విటల్, రామారావు, ఫరీద్ భాయ్, కొండల్ రెడ్డి, కాటారం రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.పండుగ %–% పంచభూతాలతో పండిన బంధంప్రతి కాలనీలో జరిగిన కార్యక్రమాల్లో స్వాగతం, సానుభూతి, సమగ్రత కనిపించాయి. అన్నింటి కంటే ముందుగా %–% “ఇది మా పండుగ, మా పరంపర, మా కుడి భుజం నేతగా నిలిచిన అర్జున్ గారి కోసం” అని స్థానికులు పేర్కొంటూ హర్షం వ్యక్తం చేశారు.



# బోనాల జాతరలో అర్జున్ ఆధ్యాత్మిక సందేశం

బడంగ్‌పేట్, జూలై 20 (ప్రజా గొంతుక)బోనాల పండుగ సందర్భంగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్‌లో పండుగ శోభ విరాజిల్లింది. శ్రీ నిలయ కాలనీ, శ్రీ మారుతి నగర్, మాతృశ్రీ కాలనీ, జనప్రియ కాలనీల్లో భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ పాల్గొని స్థానికులతో కలిసి పూజలు చేశారు. ప్రజల మధ్యకి వెళ్లిన అర్జున్‌ను స్థానికులు హర్షాతిరేకంతో స్వాగతించారు.ఇంతలో మహేశ్వరం ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి కూడా అమ్మవారి దర్శనార్థం బోనాల కార్యక్రమానికి హాజరయ్యారు. ఆమెకు శాలువా కప్పి ఘనంగా సత్కరించిన అర్జున్, స్థానిక సమస్యలపై వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ,”బోనాల పండుగ మా పరంపర, మాకు గౌరవం. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను. అభివృద్ధి, సంక్షేమమే నా లక్ష్యం. ప్రజల వినతులను ప్రభుత్వ స్థాయిలో వెంటనే పరిష్కరిస్తాను” అని ఆమె హామీ ఇచ్చారు.ఈ వేళ బీసీ వర్గానికి చెందిన అర్జున్, తన ప్రజాసేవా విధానాన్ని ప్రతిబింబిస్తూ ప్రజలతో మమేకమయ్యారు. కార్యక్రమంలో కర్ణకోట నరేష్, అమడపురం రాజు, ఇంద్రకంటి శ్రీనివాస్, మేళ పవన్ కుమార్, హర్షవర్ధన్ రెడ్డి, నారీమల్ల శ్రీనివాస్, గిరిబాబు, కిట్టు, తిరుపతయ్య, వేణు, రవీందర్, రమేష్ బాబు, గిరి, దేవిడ్, కొండల్ రెడ్డి, కాటారం రాజు తదితరులు పాల్గొన్నారు.పండుగ సందర్భంగా ఆధ్యాత్మికతతో పాటు అభివృద్ధి సంకల్పాన్ని ప్రజల్లో నింపిన ఈ కార్యక్రమం, ప్రజల మద్దతును పొందింది. అర్జున్ సామాజిక సేవకు అంకితభావంతో నిలిచారని పలువురు అభిప్రాయపడ్డారు.

# జూలై 23న జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయండి.




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 23న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని (పి.డి.ఎస్.యు)రాష్ట్ర కమిటీ సభ్యుడు మునిగేలా శివ ప్రశాంత్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18,19 నెలలు గడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థలను గాలికి వదిలేయడం సరైనది కాదు.పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుతున్న విద్యాసంస్థలకు గత సంవత్సరాల తరబడి రావలసిన స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ 8000 వేల కోట్ల బకాయిలో పెండింగ్లో ఉండడంతో విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకోవడానికి అనేక రకాలైయిన ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది.కాలేజీ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని వేధిస్తున్నారు.గత ప్రభుత్వం మన ఊరి మనబడి అనే కార్యక్రమం పెట్టి ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న మూత్రశాలలను మరుగుదొడ్లను వంటశాలలను పాత బిల్డింగ్లను కూల్చివేసి కొత్తవి కడతామని చెప్పి వదిలేశారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలు వేసి కనీసం విద్యార్థులకు అందించవలసిన మూత్రశాలలు మరుగుదొడ్లనైన నిర్మించకపోవడం వల్ల విద్యార్థులు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది.అమ్మాయిలు అబ్బాయిలు బయటికి వెళ్లడం వల్ల అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే భవనాలు మరుగుదొడ్లు మూత్రశాలలో వంట గదులను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేసినారు. రాష్ట్రంలో కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలు చట్టాల ప్రకారం ఈ ఒక్క ప్రైవేటు ,కార్పొరేట్ విద్యా సంస్థలను నడవడం లేదు ఎవరికి వారే ఇష్టానుసారంగా ఫీజుల దందాను చేస్తున్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్య సంస్థలో పకడ్బందీగా అమలు చేయాలి. తదితర డిమాండ్స్ పైన జూలై 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బందుకు పిలుపునివ్వడం జరిగింది.ఈ బందుకు విద్య సంస్థల యాజమాన్యాలు,విద్యార్థులు మేధావులు సహకరించే విజయవంతం చేయాలనికోరారు.



# బోనాల పండగలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ఆషాఢమాస బోనాల పండుగ సందర్భంగా శ్రీశ్రీ పొలం పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ కె.వి.ఆర్ కాలనీలో ఆదివారం ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా శ్రీశ్రీ పొలం పోచమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... అమ్మవారి దీవెనలు ప్రతి ఒక్కరిపై తప్పకుండా ఉంటుందని తెలిపారుఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు పోలీస్ గోవిర్ రెడ్డి, మల్లేష్, కాలనీ ప్రెసిడెంట్ శ్రీశైలం యాదవ్, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్ లని తక్షణమే పెంచాలి..

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోవిందు నరేష్ మాదిగ



ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు.. నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ సమీక్ష సమావేశం కోమిరే స్వామి అధ్యక్షతన గుర్రంపొడు మండల కేంద్రంలో ఆదివారం జరిగింది ఈ సదర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ఏర్పడిన అనేక సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలబడింద నీ అన్నారు అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పథకం వికలాంగులు వృద్ధులు వితంతులు ఇతర పెన్షన్ దారులు పింఛన్లు పెంచాలని పోరాడి విజయం సాధించిందని అన్నారు ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లు రిజర్వేషన్లు తెల్ల రేషన్ కార్డులకు రూ ఆరు కిలోల బియ్యం పెంపు మహిళ అత్యాచారం నిరోధానికి 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టు లు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అక్టో పునరునార్ధన మొదలగు వాటి మీద పోరాడి పాలకుల మెడల్ వంచి సాధించడం జరిగిందని అన్నారు ఆగస్టు 13 న లక్షలాదిమంది పెన్షన్ దారులతో మహా గర్జన ను నిర్వహించి తాడోపేడు తేల్చుకుంటామని అన్నారు ప్రతి గ్రామం నుండి చేయూత పెన్షన్ దారులు స్వచ్ఛందంగా కదిలి రావాలని పిలుపునిచ్చారు అదేవిధంగా నేడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు 4000 నుండి 6000 వరకు మరియు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయూత పెన్షన్ రూపాయలు 2000 నుండి 4000 వరకు పెంచాలని కండరాల క్షీణత కలిగిన వారికి 15000 ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు పెన్షన్ దారులకు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి 19 నెలలు గడిచిన నెరవేరకుండా ఘోరంగా మోసం చేయడం జరిగిందని అన్నారు ఆగస్టు 13న లక్షలాదిమంది పెన్షన్ దారులతో మహాగర్జన నిర్వహించి తాడోపేడు తేల్చుకుంటామని అన్నారు రేపటినుండి ప్రతి గ్రామంలోనూతన ఎమ్మార్పీఎస్ కమిటీల నుఏర్పాటుచేసి దండోరా జండా ఆవిష్కరణ చేయాలని ఉద్యమ శ్రేణులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ జిల్లా నాయకులు ఏర్పుల వెంకటయ్య మాదిగ తరి ఏడుకొండలు మాదిగ పెద్దవుర మండల్ అధ్యక్షులు కుక్క ముడి ముత్యాలు జిల్లా ఉపాధ్యక్షులు పోలేని యాదయ్య మాదిగ గుర్రంపోడు మండల ఇన్చార్జి సైదులుమండల నాయకులు నిరసనమె ట్ల బాలయ్య మాదిగ మేడి వెంకన్న మాదిగ పోచంపల్లి ముత్యాలు మాదిగ పోలేని నరసింహా మాదిగ రేపాకు నరసింహ మాదిగ కోటేష్ మాదిగ దున్న ఈదయ్య మాదిగ బొంగరాల శీను మాదిగ మామిడి పెద్దులు మాదిగ విహెచ్పిఎస్ నాయకులు బాలకృష్ణ పేర్ల బిక్షం పెరిక శ్రావణ్ అందుగుల సైదులు తదితరులు పాల్గొన్నారు

# చలో గన్ పార్క్ ను జయప్రదం చేయండి




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న డిమాండ్ చేశారు.చలో గన్ పార్క్ ను జూలై 22 మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి 3 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులందరూ హాజరై సంఘీభావాన్ని తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారు ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల హామీలను అమలు చేసి ఉద్యమకారుల జీవితాలలో వెలుగును నింపాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు తెలంగాణ ఉద్యమంలోవ్ అనేక కష్టాలకు నష్టాలకు ఆర్థికంగా అనేక రకాలుగా నష్టపోయి తెలంగాణ ఉద్యమమే ఊపిరిగా పనిచేసి తెలంగాణ సాధించేవరకు జై తెలంగాణ జై తెలంగాణ అనే నినాదాలతో తెలంగాణను సాధించుకున్న తరుణంలో ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 21 జులై 2025



## గొర్రెలకు మేకలకు వ్యాక్సిన్లు పంపిణీ చేయాలి.

(జి.ఎం.పీ.స్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆలేటి యాదగిరి డిమాండ్.

మద్దూరు,మండలం::ప్రజాగొంతుక,ప్రతినిది::(ఏలూరి,బాలకృష్ణ) జులై:20:గొర్రెలకు మేకలకు తగిన వ్యాక్సిన్లు పంపిణీ చేయాలని, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జి.ఎం.పి.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆలేటి యాదగిరి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఆదివారం రోజున సంఘం చేర్యాల మండల మహాసభకు, చేర్యాల పట్టణంలోని బీరప్ప దేవాలయంలో, ఏగుర్ల ఎల్లయ్య అధ్యక్షత వహించడం జరిగింది, ఈ మహాసభకు యాదగిరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమం లో భాగంగా వారు మాట్లాడుతు వానకాలం ప్రారంభమై జీవాలకు అనేక రోగాలు వస్తున్నాయని వీటికి సంవత్సరానికి మూడుసార్లు నట్టల మందు పంపిణీ చెయ్యవలసిన అవసరం ఉండగా ఇతర వ్యాక్సిన్లు మందులు ఉండగా గత మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వాలు సప్లై చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పశుసంవర్ధక శాఖ వైద్యులు ప్రైవేటు మెడికల్ షాప్ లతో కుమ్మక్కై మెడికల్ షాప్ లకు మందులు రాస్తున్నారని, మెడికల్ షాప్ యాజమాన్యాలు, ఇదే అదునుగా భావించి గొర్ల కాపరులను దోపిడీ చేస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు జీవాలకు ఉచిత మందులు పంపిణీ చేయాలని, వెటర్నరీ మెడికల్ షాప్ ల ఆగడాలను అరికట్టి గొర్ల కాపరులను ఆదుకోవాలని లేని పక్షంలో గొల్ల కురుమలము ఏకం అయ్యి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం చేర్యాల మండలమునకు సంబంధించి కమిటీని ఎన్నుకున్నారు, మండల అధ్యక్షులుగా నంగి చంద్రమౌళి, ఉపాధ్యక్షులుగా తుపతి రాజు, కార్యదర్శిగా దాసరి కనకయ్య, సహాయ కార్యదర్శిగా దేవులపల్లి కర్ణాకర్, ముఖ్య సలహాదారుగా ఏగుర్ల ఎల్లయ్య, కమిటీ సభ్యులుగా గుంటి స్వామి, ఆవుల యాదగిరి, బీరయ్య, బాబు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పింఛన్ లు ఇవ్వాలి



ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ కుటుంబ యజమాని భర్తను కోల్పోయి కొన్ని సంవత్సరాలు గడుస్తున్న మహిళలకు ఆసరా పింఛన్ అందడం లేదు ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారు కావున ఆఫీసుల చుట్టూ తిప్పించుకుంటు కాలయాపన చేస్తూనా అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఇప్పటికైన మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్క మహిళలకు ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటన ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు



## భవాని నగర్ లో వైభవంగా ఆషాఢ బోనాల వేడుకలు..

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- ఈసీఐఎల్ భవాని నగర్ లో బోనాల పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో బోనాలతో నైవేద్యాలు సమర్పించారు. తొట్టెలు, ఫలహార బండ్లు ఊరేగింపు వేడుకలు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో వేడుకలు సందడిగా సాగాయి.గాంధీనగర్ కాలనీలో ఎల్లమ్మ దేవాలయంలో రొడ్డ కిష్టయ్య విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ రోడ్డ మంగ అజయ్ కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక ఆషాఢ బోనాల వేడుకలని, పండుగను ప్రజలంతా కలిసిమెలిసి సంతోషంగా జరుపుకోవాలని కోరారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ చల్లగా జీవించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దీప్తి, మణి ధృవన్ తేజ,మణి చరణ్ తేజ,మణి వరుణ్ తేజ,యాదమ్మ,సరిత,దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా నాగిళ్ల వెంకట్ జన్మదిన వేడుకలు






కేశంపేట, జూన్ 20 (ప్రజా గొంతుక ప్రతినిధి):కేశంపేట మండలంలోని లింగం ధన గ్రామానికి చెందిన ప్రవేట్ లెక్చరర్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అనుచరుడు నాగిళ్ల వెంకట్ జన్మదిన వేడుకలు ఆదివారం నాడు షాద్ నగర్ లో అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు వంశీ, మురళీధర్ రెడ్డి, వి. శశికుమార్ గౌడ్, జీ. పాండు తదితరులు హాజరయ్యారు. వారు వెంకట్‌కు శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించి, కేక్ కట్ చేయించారు. అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగిళ్ల వెంకట్ మాట్లాడుతూ జన్మదినం ఒక్క వేడుక కాదు. ఇది ప్రజల కోసం మరింత సమర్పణతో ముందుకెళ్లాలనే ఆత్మపరిశీలన చేసే రోజు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారు నాపై చూపిన నమ్మకానికి సద్వినియోగం చేసుకుంటాను. విద్య, ఆరోగ్యం, సామాజిక సేవ రంగాల్లో నా సేవల్ని కొనసాగిస్తాను," అని తెలిపారు. పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ వెంకట్ భవిష్యత్‌లో సామాజిక సేవలో ముందుండే నాయకుడిగా ఎదుగుతాడని ఆశిస్తున్నాం," అని పేర్కొన్నారు. ఈ వేడుకలో స్థానిక యువకులు, అభిమానులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హర్షాతిరేకంతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఈ వేడుకలు జరగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శుభాకాంక్షలు అందించిన ప్రతి ఒక్కరికి వెంకట్ కృతజ్ఞతలు తెలిపారు.



## కార్మిక బాధిత కుటుంబానికి రూ:20వేల ఆర్థికసహాయం

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలంలోని శివన్న గూడెం గ్రామా పంచాయతీ కార్మికుడు ఇరిగి మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. అతని అంతాక్రియల నిమిత్తం కొరకు శివన్నగూడ గ్రామానికి చెందిన శ్రీ నీలకంఠ రామస్వామి దేవాలయ చైర్మన్ రాపోలు యాదగిరి రూ: 20000, శివన్నగూడ మాజీ సర్పంచ్ చిట్యాల సబిత, యాదగిరిరెడ్డి బాధిత కుటుంబానికి రూ: 5000ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంకు చైర్మన్ మోరనరసింహ, చెరుకు లింగం గౌడ్, ఉడుతల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో గ్రామ దేవతలకు బోనాలు


ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. పిఎసిఎస్ చైర్మన్ మహేశ్వరం మంచే పాండు యాదవ్, గ్రామ మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్ ఆధ్వర్యంలో... బోనాల పండుగ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా... బోనం నాని ఆధ్వర్యంలో... గ్రామంలో.. ఉదయం 9 గంటల 30 నిమిషాలకు ఎల్లమ్మ తల్లి లంద బోనాల దగ్గర పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది అనంతరం.. 3 గంటల 30 నిమిషాలకు పోతురాజు బోనం పెద్ద ఎత్తున గ్రామ పెద్దల ఆధ్వర్యంలో.. తీయడం అనంతరం మ్యాతర్ బోనం తీసిన వెంటనే.. బోనం నాని ఆధ్వర్యంలో.. బోనాలు ప్రతి ఒక్క కాలనీ నుండి చత్రపతి శివాజీ మహారాజ్ చౌరస్తా దగ్గరికి చేరుకున్న తర్వాత.. అన్ని బోనాలు బోనం నాని ఆధ్వర్యంలో.. కోట మైసమ్మ తల్లికి మరియు మైసమ్మ తల్లికి, పోచమ్మ తల్లికి, ఇలా గ్రామదేవతలకు భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించుకోవడం జరిగింది ఈ సందర్భంగా మంచే పాండు యాదవ్ మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నారు అని తెలియజేశారు.. మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్ మాట్లాడుతూ... గ్రామంలో ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఎంతో ఘనంగా అమ్మవార్లకు బోనాలు సమర్పించిన భక్తులకే కాకుండా కొన్ని అనివార్య కారణాలవల్ల బోనాలు సమర్పించుకొని వారి పైన కూడా గ్రామదేవతల ఆశీస్సులు ఉండాలని తెలియజేశారు... ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచ్లు,మాజీ వార్డు మెంబర్లు, వివిధ యూత్ నాయకులు, దేవదాయ శాఖ కమిటీ సిబ్బంది, అంబేద్కర్ సంఘం నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు, వివిధ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు, మరియు స్వచ్ఛంద సేవ సంస్థ నాయకులు, గ్రామ పెద్దలు యువకులు హిందూ భక్తులు ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది అని పిఎసిఎస్ చైర్మన్ మంచి పాండు యాదవ్ తెలియజేయడం జరిగింది



## గీత వృత్తిలో ఉపాధి కల్పించి ప్రమాద నివారణకు చర్యలు తీసుకోండి.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మునుగోడు నియోజకవర్గంచండూరు మండల కేంద్రంలో లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తిలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచి వృత్తిలో ప్రమాదాలు నివారించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి,చౌగాని సీతారాములు, వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలోని శీలా అనసూర్య శంకర్రావు ఫంక్షన్ హాల్ లో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల మహాసభలకు కల్లుగీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు చాపల మారయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. గీత వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. బడా పెట్టుబడిదారులు తయారు చేస్తున్న లిక్కర్లు, కోకో కోలా లాంటి శీతల పానీయాల వల్ల కల్లు అమ్మకాలు పడిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తే ఈ పానియాల వలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖజానా నింపుకోవడానికి ప్రోత్సహిస్తున్నాయని ఆయన అన్నారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న మాట్లాడుతూ,కొంతమంది వ్యాపారులు కల్లు కల్తీ చేస్తున్నారనే నేపంతో కల్లు పైనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. వృత్తి చేసే వారందరికీ కాటమయ్య కిట్లు ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని, నల్లగొండ జిల్లాలోనే నీరా, తాటి ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభించాలని, నీరా కేఫ్ టెండర్ వేసి దాని ద్వారా ఆదాయం వచ్చే కల్లుగీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని వారన్నారు. ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యదిలో సామాజిక చైతన్య యాత్రలను జిల్లాలోనే కాకుండా అన్ని మండల కేంద్రాల్లో, గ్రామాలలో చైతన్య యాత్రలు జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న, కల్లుగీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు చాపల మారయ్య,తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పామను గుండ్ల అచ్చాలు, ఉప్పల గోపాల్, గీత కార్మిక సంఘం నాయకులు జెర్రిపోతుల ధనుంజయ, మొగుదాల వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య, అయిత గోని మల్లేష్ గౌడ్, వేముల లింగస్వామి,సొసైటీ అధ్యక్షులు నకరకంటి బిక్షమయ్య, బోయపల్లి శంకరయ్య, గుణగంటి యాదయ్య, పడసబోయిన యాదగిరి, పెద్దగాని నరసింహ, బొమ్మరగోని నరసింహ, తందార్ పల్లి యాదయ్య, దేశిడి వెంకన్న, పడస బోయిన రామస్వామి,ఈరటి వెంకటయ్యతదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు పాతబస్తీ నల్లపోచమ్మకు ప్రత్యేక పూజలు



ప్రజాగొంతుక /హైదరాబాద్/ జులై /20బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పాతబస్తీ అలియాబాద్ మేకలబండ నల్లపోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఆషాఢ మాసం బోనాల జాతర సందర్భంగా ఆదివారం ఎంపీ రవిచంద్ర నల్లపోచమ్మ తల్లిని దర్శించుకుని కొబ్బరికాయ కొట్టి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి ఎంపీ రవిచంద్రతో పాటు కూసం శ్రీనివాస్,మోహన్ రెడ్డిలను కండువాలతో సత్కరించి,ఆశీర్వచనాలు పలికి, తీర్థప్రసాదాలు అందజేశారు. నల్లపోచమ్మ తల్లి ఆలయ సందర్శనకు విచ్చేసిన ఎంపీ రవిచంద్రను మున్నూరుకాపు ప్రముఖులు తూడి ప్రవీణ్ కుమార్,పొన్న వెంకటరమణ తదితర ప్రముఖులు సాదర స్వాగతం పలికారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

### ఆడి కృత్తిక సందర్భంగా స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని విద్యా నగర్ లో గల శ్రీరామలింగేశ్వర సహిత త్రిశక్తి, అయ్యప్ప, ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో ఆషాడ బహుళ దశమి ఆదివారం ఆడి కృత్తిక సందర్భంగా శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు రెంటాల సతీష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలతో పాటు పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సతీష్ కుమార్ శర్మ మాట్లాడుతూ ఆషాడ మాసంలో ఆడి కృతిక సందర్భంగా స్వామివారి ఆరాధనకు ఎంతో విశేషమైన రోజ అని అన్నారు.ఈ రోజున తమిళనాడు రాష్ట్రంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయాలలో విశేష పూజలు, కళ్యాణ మహోత్సవంను ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు.గత ఐదు సంవత్సరాల నుండి ఈ దేవాలయంలో కూడా స్వామివారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.స్వామి వారి కళ్యాణ వేడుకలకు సహకరిస్తున్న భక్తులకు స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు అనంతుల సూర్యనారాయణ, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, గణేష్, అర్చకులు దుర్గాప్రసాద్, సుబ్రహ్మణ్య సేవా సమితి సభ్యులు వాస కృష్ణ, తెడ్ల ప్రభాకర్, చెన్నూరు వెంకన్న, గుండా శ్రీనివాస్ మాడుగుల మణికంఠ,రావిరాల సత్యనారాయణ, దండా రవిచందర్ రెడ్డి, భక్తులు ఓరుగంటి రామ్మూర్తి, రాచకొండ శ్రీనివాస్, ఉప్పల శ్రవణ్,చల్లా సతీష్ కుమార్, ప్రసాద్, నోముల అంజయ్య, వాస నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




## అమ్మా సల్లంగా చూడమ్మా..

### శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి

నలాగొండ జిల్లా ప్రతినిధి(ప్రజా గొంతుక న్యూస్)జులై,20ఆషాఢ మాసం ఆదివారం కావడంతో సాగర్ హిల్‌కాలనీ, పైలాన కాలనీల్లో బోనాల సందడి నెలకొంది. భక్తులు అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం వరకు బోనాలతో పాటు ఫలహార బండ్లు, తొట్టెల, అమ్మవారి శకటాలతో పాటు పోతురాజుల విన్యాసాలు, డప్పువాయిద్యాల మధ్య భారీ ఊరేగింపుతో వచ్చి దేవతలకు నైవేద్యం సమర్పించారు హిల్‌కాలనీ డౌన పార్కు ముత్యాలమ్మ ఆలయం, బుద్ధవనం భవానీ ఆలయం వద్ద, పైలాన కాలనీ పోచమ్మ ఆలయం వద్ద భక్తులు అధిక సంఖ్యలో అమ్మవార్లకు బోనాలు సమర్పించారు.అమ్మ చల్లంగా దీవించు అంటూ..ఆదివారం నందికొండ మున్సిపాలిటీ 9వ మాజీ కౌన్సిలర్ రామకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలోని అమ్మవారికి బోనాలు సమర్పించారు ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి హాజరయ్యారు ప్రతి ఏటా ఆషాఢ మాసంలో అంగరంగ వైభవంగా నిర్వహించే బోనాల పండుగ ఈ సంవత్సరం కూడా కన్నుల పండుగగా జరిగింది. పట్టణంలోని పలు కాలనీల వాసులు హాజరై బోనాలను ఊరేగింపుగా తీసి, అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కోరిన కోరికలు తీర్చే పేరున్న ముత్యాలమ్మ కాళికమ్మ దేవాలయాల్లో భక్తులు దర్శనం చేసుకుని కానుకలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి హాజరై బోనమెత్తి అమ్మవారికి హారతి అందించారు. పాడిపంటలతో రైతులు, తాలూకా, పట్టణ ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండేలా అమ్మవారి అనుగ్రహం ఉండాలని కోరారు. బోనాల పండుగలో పట్టణ నాయకులు, ప్రజలు, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ల సన్మాన సమావేశం

### లో పాల్గొన్న లినర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



ప్రజాగొంతుక/ వరంగల్ /జులై /20నర్సంపేట మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మార్కెట్ చైర్మన్ ల సమావేశంలో పాల్గొన్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి,లికేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా మార్కెట్ చైర్మన్ ల గౌరవాధ్యక్షుడిగా కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ని ఎన్నుకోవడం జరిగింది.. గౌరవాధ్యక్షులుగా ఎన్నికైన గంట సంజీవరెడ్డి గని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు...ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మార్కెట్ చైర్మన్లు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల స్థలాలకు పూజలు చేసి లబ్ధిదారులకుఎల్ ఓ సి చెక్కులుపంపిణీ

### నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ 20 07 2025 మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని మానేపల్లి బస్వాపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల స్థలాలకు పూజలు చేసి ఎల్ ఓ సి చెక్కులుఅర్హులైన వారికి పంపిణీ చేసిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలోని ఇందిరమ్మ ఇండ్ల అర్హులకు కచ్చితంగా ఇంటి నిర్మాణం వరకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న ఐదు లక్షల రూపాయలను కచ్చితంగా ఇవ్వడం జరుగుతుందని అని అన్నారుప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్ష నాయకులకు చెంపపెట్టుగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన సాగుతుందని అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని చెప్పినటువంటి హామీలను నెరవేర్చడం జరుగుతుందని అందులో భాగంగానే నిరుపేద ప్రజలకు గూడు లేని వారికి ఇంటి స్థలం ఉంటే ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాము అనే మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వమేనని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్లులేనివారికి రెండు పడకల గదులను నిర్మిస్తామని చెప్పినటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం మాటపై నిలబడకుండా వారికి నచ్చినటువంటి వారి కార్యకర్తలకే రెండు పడక గదులను ఇచ్చినటువంటి ఘనత గత ప్రభుత్వం లాగా కాంగ్రెస్ ప్రభుత్వం చేయదని చేయబోదని కాంగ్రెస్ పార్టీ నుండి హామీ ఇస్తున్నానని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి తెలిపారు ఆదివారం నాడు తాను నియోజకవర్గంలోని పలు గ్రామాలలో తిరిగి ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారు ముగ్గు పోసినటువంటి ఇంటి స్థలాలకుపూజలు చేసి వారి యొక్క ఆశలు నెరవేర్చడం జరిగిందని ప్రమాదంలో గాయపడిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వారికి ఆర్థిక సహాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంటదని ఇకముందు కూడా ఎవరికైనా ఎటువంటి ప్రమాదాలు జరిగినా కూడా వారు తమ కార్యకర్తలకు నాయకుల ను సంప్రదించి వారికి తగ్గినటువంటి ఆర్థిక సహాయం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని ఎల్లవేళలా తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని వారి వెంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి వెల్దుర్తి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ , వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి సొసైటీ డైరెక్టర్ నాలాచెరువు కిష్టా గౌడ్ జగ్గా శంకర్ గౌడ్ వెల్దుర్తి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అవుసులమల్లేశం చారి తలారి అన్వేష్ తలారి మల్లేష్ జీతయ్య గారి కృష్ణ సొసైటీ డైరెక్టర్ పోతిరెడ్డి బస్వాపూర్ కాంగ్రెస్ కార్యకర్తలు సింహం గోపాల్ పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పేద ప్రజలకు అండగా ఎన్ హెచ్ ఆర్ సి

### నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర ఇంచార్జ్ చింతపల్లి వెంకటేశ్వర్లు



ప్రజా గొంతుక న్యూస్,(జులై 20)సూర్యాపేట: ఎన్ హెచ్ ఆర్ సి సమాజంలో పేద ప్రజలు, బాధితులకు అండగా ఉంటుందని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ చింతపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్ హెచ్ ఆర్ సి వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో వైజాగ్ కేంద్రంగా ఏర్పాటై దేశంలో 14 రాష్ట్రాల్లో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల కొరకు,జవాబుదారితనం, పారదర్శకం, చట్టబద్ధంగా పనిచేస్తుందని, ఎన్ హెచ్ ఆర్ సి మూడో వార్షికోత్సవం ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో ఘనంగా నిర్వహించామని, నాలుగో సంవత్సరం హక్కుల పరిష్కారమే ధ్యేయంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, మహిళా సాధికారతే లక్ష్యంగా కృషి చేస్తుందని తెలిపారు. ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో త్వరలో పటిష్టంగా కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మా సంస్థ నుంచి అనేక సంస్థలు విడిపోయాయని బోగస్ సంస్థల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. యువత పెడదారిన పడకుండా నిరుద్యోగులు, విద్యార్థుల పక్షాన కృషి చేస్తుందని తెలిపారు. తమ సంస్థ కేంద్ర ప్రభుత్వం, నీతి అయోగ్ లో ద్వారా రిజిస్ట్రేషన్ అయిందని పేర్కొన్నారు. హక్కుల కొరకు పాటుపడుతున్న ఎన్ హెచ్ ఆర్ సి లో యువత, మేధావులు, పౌర సమాజం, చైతన్యవంతమైన వ్యక్తులు, సభ్యత్వం తీసుకోవాలని కోరారు. న్యాయ పరమైన సమస్యల కొరకు సలహాలు, సూచనలు ఇవ్వడానికి లీగల్ టీం పనిచేస్తుంది తెలిపారు. కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా చైర్మన్ బండ్ల రమేష్, లీగల్ టీం రాష్ట్ర బాధ్యులు బడే సాహెబ్, ముక్కెర శ్రీనివాస్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డివిజన్ మహిళా విభాగం ప్రెసిడెంట్ మాదాను స్వప్న, జనరల్ సెక్రెటరీ బరపటి సునీత, సూర్యాపేట జిల్లా వైస్ ప్రెసిడెంట్ నవిలే నాగయ్య, జిల్లా కన్వీనర్ సారగండ్ల సైదులు, నల్లగొండ జిల్లా చైర్మన్ గోవర్ధన్, జిల్లా కోఆర్డినేటర్ అనుములపురి కృష్ణ, నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ అనుమలపురి నరేష్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రునికి ఆర్థిక చేయూత

### 30,000 వేల రూపాయలు మానవత్వ హృదయంతో ఆర్థికంగా చేయూత.



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఇప్పయిపల్లి గ్రామానికి చెందిన జంగం యాదయ్యకు అనారోగ్యము బాగాలేని కారణంగా చిన్ననాటి బాల్య మిత్రులు 10వ,తరగతి 1994-95 బ్యాచ్ సంబందించిన మిత్రులు చేయూత అందించారు. ఈ సందర్భంగా బాల్య మిత్రులు మాట్లాడుతూ మా మిత్రుడు యాదయ్య ఇప్పయిపల్లి అనారోగ్య కారణంగా తన క్షేమం కోసం పరితపిస్తూ తన స్నేహితులం ఆయన కుటుంబానికి ఆర్థిక భరోసా కలిపిస్తూ 30,000 రూపాయలు మానవత్వ హృదయంతో ఆర్థికంగా చేయూత ఇవ్వడం జరిగింది.ఇక మీదట ఆపద సమయంలో ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కలిగించారు.ఈ కార్యక్రమంలో కులకచర్ల గ్రామ పూర్వ స్నేహితులు తుప్పలి ఆనంద్ కుమార్,జెట్టిగల్ల వెంకట్,తలారి విజయ్ కుమార్,బైండ్ల బాలకృష్ణా రావు,ఆంజనేయులు, ఆంజనేయులు,కృష్ణాజి,బచ్చయ్య, భీమయ్య,అంజయ్య,నారాయణ,జలీల్,నర్సింలు,కృష్ణయ్య,మొగులయ్య,రామకృష్ణ, దామోదర్,కృష్ణారెడ్డి,వెంకటయ్య, నర్సింలు,మహబూబ్ అలీ, తదితరులు ఉన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 21 జులై 2025



# కొత్తపేటలో భక్తిశ్రద్ధలతో

# బోనాల పండుగ

పోతురాజు వేషధారణతో ఊరంతా ఆధ్యాత్మిక శోభ
బోనాల శోభాయాత్ర గ్రామానికి ప్రధాన ఆకర్షణ



కేశంపేట, జూన్ 20 (ప్రజా గొంతుక ప్రతినిధి):శ్రావణ మాసం ఆరంభాన్ని పురస్కరించుకొని కేశంపేట మండలంలోని కొత్తపేట గ్రామం ఆదివారం ఉదయం నుంచే బోనాల ఉత్సవం సంబరాల్లో మునిగిపోయింది. గ్రామదేవతకు బోనాలను సమర్పిస్తూ భక్తులు ఆటపాటలతో, సంప్రదాయ వేషధారణతో పండుగను జరుపుకున్నారు.పోటురాజు వేషధారణ, డప్పుల శబ్దం, పల్లె సంస్కృతిని ప్రతిబింబించే నృత్యాలు %-% ఇవన్నీ కలిసి ఊరంతా పండుగ ఉత్సాహాన్ని రెట్టింపు చేశాయి. గ్రామంలో ఊరేగింపుగా సాగిన బోనాల శోభాయాత్ర విశేష ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నవీన్ కుమార్, మాజీ కోఆప్షన్ సభ్యుడు జమాల్ ఖాన్, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామస్తుల ఐక్యత, సంప్రదాయాల పట్ల భక్తి నిబద్ధత ఈ వేడుకల ద్వారా స్పష్టంగా వ్యక్తమయ్యింది.అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలకు ఆరోగ్యం, శాంతి, అభివృద్ధి చేకూరాలని అందరూ ప్రార్థించారు.బోనాల పండుగ %-% భక్తి, భౌతిక వికాసానికి మధ్య కలయికగా మారుతోందని పలువురు అభిప్రాయపడ్డారు.



# ఖిల్లా మైసమ్మ అమ్మవారికి పట్టు

## వస్త్రాలు సమర్పించిన మంత్రి సీతక్క

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగను పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గంలోని రామకృష్ణాపురం డివిజన్‌లో గల ఖిల్లా మైసమ్మ అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి మంత్రి సీతక్క దర్శించుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ నాయకులు,ఎన్ఎస్‌యూఐ,మహిళా కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది.

# ప్రభుత్వాలు మారినా రోడ్డు మాత్రం మారలేదు



ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ 13 వా వార్డు రాంనగర్ కాలనీ లో రోడ్డు అస్త వ్యస్తంగా తయారయింది.ఆ కాలనీలో ఎటుచూసిన అందరు భాద్యతగలవారె కాని ఎందుకో ఏమో ఆ రోడ్డుకు మొక్షం మాత్రం కలగటం లేదని ఆ కాలనీ ప్రజలు విచారాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఈ రోడ్ ఎప్పుడు చాలా రద్దిగా ఉండే రోడ్డు భాస్కర్ థియేటర్ నుండి కోర్టు రోడ్,అక్కడి నుండి మెయిన్ దారి వలిగొండ రోడ్డు కి వెళ్లే దారి కానీ ప్రభుత్వాలు మారిన రోడ్డు లు మాత్రం మారడం లేదని కాలని వాసులు తమ బాధను వ్యక్తం చేశారు.చౌటుప్పల్ లోని కొన్ని రోడ్ల వద్ద సిసి రోడ్ మీద సిసి రోడ్ వేసారు ,కాలి ప్లాట్స్ కి సిసి రోడ్ లు వేసారు.కానీ ఇక్కడ కొత్త రోడ్ వేయలేక పోతున్నారు.ఈ రోడ్డు గుండా ప్రతి రోజు లాయర్స్, ప్రభుత్వఉద్యోగులు,కార్మికులు ప్రజలు ఇదే దారి లో వెళ్ళుతుంటారు.ఆ సిసి రోడ్ కి ,డ్రైనేజీ కి,మోక్షం ఎపుడు కలుగుతుందోనని13వార్ రాంనగర్ కాలనీ ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు.ప్రజా ప్రతినిధులు,రాజకీయనాయకులు ,ప్రభత్వ అధికారులు ఈ కాలనీ రోడ్డులను బాగుచేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## అయిజరైతులకుఅందుబాటులో ఖరీఫ్ సాగుకు సరిపడ,ఎరువులబస్తాలు...

## సింగిల్,విండోఅధ్యక్షులుపోతుల.మధుసూదన్ రెడ్డి.



ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.
జోగులాంబ గద్వాల జిల్లా ఐజ సింగల్ విండో రైతులకు ఖరీఫ్ సీజన్ కు సరిపడా ఎరువుల బస్తాలుఅందుబాటులో ఉన్నాయనిఉమ్మడిజిల్లా సింగిలివిండో చైర్మన్ల సంఘం జిల్లాఅధ్యక్షులు అయిజసింగిల్,విండోఅధ్యక్షులుపోతులమదుసూదన్ రెడ్డి తెలిపారు. ఆదివారంతనకార్యాలయంలో ఏర్పాట్లు చేసిన విలేఖరులసమావేశంలో మాట్లాడుతూ రైతులు అపోహకుగురయ్యిఅధికంగా ఎరువులు కొను గోలుచేసినిల్వచేసుకోవటం సరికాదని హితవు పలికారు. రైతులకుఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం సహకార సంఘాలలలో ఎక్కువమొత్తంలోఎరువులపంపిణికార్యచరణ సాగిస్తుందని పోతుల మధుసూదన్,రెడ్డివివరించారు.మార్క్ ఫెడ్ నుండి ఎంత ఎరువులు కోరితే అంత ఎరువులు పంపేందుకుసిద్ధంగాఉందనిఆయనపేర్కొన్నారు. ఆగస్టు నెలలో ఆర్డీఎస్ ఆయకట్టు పరిధిలో వరి నాట్లుప్రారంభంఅవుతాయని ఆయనఅన్నారు. అందుకు తగినట్లుగానే ఆర్డిఎస్అయకట్టుపరిదిగ్రామమైనచిన్నతండ్రపాడుసింగిల్,విండోఆధ్వర్యం లో ఎరువులవిక్రయ కేంద్రంఏర్పాట్లుచేస్తామని,పోతులమధుసూదన్ రెడ్డి ఆర్డీఎస్ రైతులకు హామి ఇచ్చారు. దీనితో రైతులకుసమయంకలిసి రావటమేకాకుండా,ఖర్చులుసైతంతగ్గుతాయని ఆయనవివరించారు. బహిరంగమార్కెట్లోకంటే సింగిల్,విండోఅధ్వర్యంలో ఎరువుల ధరలు తక్కువగా ఉంటాయని ఆయన గుర్తు చేశారు. ఇక్కడ ఎరువుల కొరత ఏర్పడితేబహిరంగమార్కెట్లో ఎరువుల ధరలు అమాంతం పెద్ద ఎత్తున పెంచుతారనిఆయనఅన్నారు. వ్యవసాయఅదికారులు,మార్ఫెడ్ అధికారులు నుండిపూర్తిస్థాయిసహకారంలభిస్తోందనిఆయన అన్నారు. యూరియా,పోట్రాడ్, అమ్మోనియంతో ప్లాట్లు అన్ని రకాల ఎరువులు అందుబాటులోఉన్నాయనిపోతులమధుసూదన్ రెడ్డి తెలియజేశారు



# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి

పల్లె పల్లెకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృధి ఫలాలు.


కాంగ్రెస్ ప్రజా పాలనలో అభివృద్ధి వైపు గ్రామాలు.

## పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని చాపల గూడెం,తిరుమలపూర్,లాల్ సింగ్ తండాలో పలు అభివృద్ధి పనులను పరిగి ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ ముఖ్య నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.అనంతరం లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.అదేవిధంగా వన మహొూత్సవ కార్యక్రమంలో స్థానిక నాయకులు అధికారులతో కలిసి పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ చాపల గూడెం గ్రామంలో రూ.5 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించడం జరిగింది.తిరుమలపూర్ గ్రామంలో రూ.5 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు.లాల్ సింగ్ తండాలో రూ.5 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు,పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను సన్మానించిన...

# సమతా ప్రకాష్



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ రామకృష్ణాపురం డివిజన్లో కిల్లా మైసమ్మ అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క రావడంతో.. మహేశ్వరం నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు సమత ప్రకాష్ మంత్రి సీతక్కను ఘనంగా సన్మానించడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది బోనాల పండుగ సందర్భంగా సమత ప్రకాష్ మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గంలో ఉన్న ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ యొక్క అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరి పైన ఎల్లవేళలా ఉండాలని ఆ తల్లి చూపు అందరిపై ఉండాలని సమత ప్రకాష్ తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ నాయకులు,ఎన్ఎస్‌యూఐ,మహిళా కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది.

# అందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు,

## రైతుబిడ్డ వేముల రాఘవేందర్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- నేను మారుమూల ప్రాంతంలో ఓ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన మీ ఇంటి బిడ్డను. విద్యార్థి దశ నుండే విద్యార్థి నాయకుడిగా (ఏబీవీపీ) నా సేవలు ప్రారంభించాను. తెలంగాణ మళ్లీ ఏర్పాటుకు జరిగిన ఉద్యమంలో ముందుండి పాల్గొని, 23 కేసులకు గురయ్యాను. పదుల సంఖ్యలో జైలు జీవితం అనుభవించాను. తరువాత బీజేపీలో చేరి, యూత్ వింగ్ రాష్ట్ర కార్యదర్శిగా సేవలందించాను. నా కంటే గొప్పదైన ఈ నేలకి సేవ చేయాలన్న తపనతో నేను ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నాను.రేపు జరగబోయే స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో మీ ఆశీర్వాదంతో, మీ సేవకుడిగా మీ ఇంటి బిడ్డగా మీ ముందుకు వస్తున్నాను. మీ విశ్వాసం నాకు ఆశీర్వాదం కావాలి. మీ నిండు మనస్సుతో మద్దతివ్వండి. మన గ్రామ అభివృద్ధికి కలసి ముందుకు సాగుదాం.

# మండల వ్యాప్తంగా బోనాల పండుగ సంబరాలు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జులై 20:మెదక్ జిల్లా. మండల కేంద్రమైన శివంపేటలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలకు, ఊరేగింపునకు, పోచమ్మ,ముత్యాలమ్మ,రేణుక ఎల్లమ్మ ఆలయాలకు రంగులు వేయించడం జరిగింది. ఆలయానికి వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా లైటింగ్ , డిజె సౌండ్ లతో,డప్పు చప్పులతో, కళాకారుల విన్యాసాలతో ఊరేగింపుగా అమ్మవారికి బోనాన్ని సమర్పించడానికి పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చారు. మండలంలోని పలు గ్రామాలలో గోమారం, పెద్ద గొట్టిముక్కుల, అంగరంగ వైభవంగా బోనాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. బోనం అంటే తెలుగులో భోజనం, ఇది మాతృ మూర్తికి నైవేద్యం. ఇంట్లో ఉండే స్త్రీలు కొత్త మట్టి లేదా ఇత్తడి కుండలో పాలు బెల్లం కలిపి వండిన అన్నం, వేపా ఆకులు, పసుపు మరియు వేరియంట్లతో అలంకరిస్తారు. మహిళలు తమ తలపై ఈ కుండను మస్తు ఆలయం వద్ద అమ్మవారికి కంకణాలు మరియు చీరలతో బోనం సమర్పిస్తారు. అమ్మవారి దయ తమ కుటుంబంపై, గ్రామంపై అమ్మవారి చల్లని ఆశీస్సులు ఉండాలని , వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పిల్లాపాపలతో,సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అమ్మవారికి ఆడపడుచుల మొక్కలు చెల్లించుకుంటారు. ఈ సాంప్రదాయం తెలంగాణలో మాత్రమే ఉంటదని చెప్పుకోవచ్చు. ఆచార వ్యవహారాలకు, సాంప్రదాయాలకు, తెలంగాణ రాష్ట్రం ఒక చిహ్నంగా భావిస్తారు. ప్రతి సంవత్సరం గ్రామదేవతలకు బోనాలు సమర్పించి, అమ్మవారి ఆశీస్సులు పొందడం ఆనవాయితీగా తెలంగాణలో జరుగుతుంది. బోనాల ఊరేగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన శివంపేట ప్రజానీకానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, మరియు పిఎన్జి యువసేన సభ్యులు, తెలపడం జరిగింది.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



ఆయిల్ ఫామ్ మొక్కల మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో

## పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామంలో మరియు నల్లబెల్లి మండలం రంగాపురం గ్రామంలో ఆయిల్ ఫామ్ మొక్కల మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ మొక్కల సాగు ద్వారా అధిక లాభాలు పొందవచ్చని,సంప్రదాయ పంటలే కాకుండా వాణిజ్య పంటలపై కూడా రైతులు ఆసక్తి పెంచుకోవాలని కోరారు.కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారులు,పార్టీ నాయకులు,రైతులు పాల్గొన్నారు.



## దైవ చింతనతో మానసిక ప్రశాంతత

గ్రామదేవత పోచమ్మ ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తానని ఆలయ చైర్మన్ కర్రె భరత్ కుమార్ కు హామీ.పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో పోచమ్మ తల్లి ఆలయాన్ని పరిగి శాసనసభ్యులు,డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి దర్శించుకున్నారు. దేవాలయం అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ దేవత పోచమ్మ ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తానని,ఆలయ చైర్మన్ కర్రె భరత్ కుమార్ కు హామీ ఇవ్వడం జరిగింది.అదేవిధంగా మైలమ్మ చెరువు వీరాంజనేయ స్వామి దేవాలయం దగ్గర సిసి రోడ్డు కోసం ఆలయ కమిటీ మెంబర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఈ ఆలయ అభివృద్ధికి కూడా సహకారం అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు బోలసాని భీమ్ రెడ్డి,సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్.ఆంజనేయులు,పాం బండ ఆలయ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య,మాజీ ఎంపీపీ సత్య హరిచంద్ర,కాంగ్రెస్ జిల్లా నాయకులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి,రవి నాయక్,మాజీ చైర్మన్ తుప్పలి వెంకటేశం,మాజీ ఎంపీపీ అంజయ్య,ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్,సాల్విడ్ విట్టల్ నాయక్,డైరెక్టర్ నాగని ఎల్లయ్య,మాజీ డైరెక్టర్ కామునిపల్లి వెంకటయ్య,తమ్మలి రామచంద్రయ్య,మాజీ వార్డ్ మెంబెర్ మోత్కూర్ వెంకటేష్,ఐలగారి కృష్ణయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జంగయ్య,సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్,బాలకృష్ణ, కొడుదుటి బాను,గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం మండల మున్నూరు కాపుల సమావేశం

చలో వేములవాడ ర్యాలీ విజయవంతం చేయాలని నిర్ణయం

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా




మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల మున్నూరు కాపుల సమావేశం అమీర్‌పేట్ మున్నూరు కాపు సంఘంలో నిర్వహించబడింది. ఈ నెల 25న రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం తలపెట్టిన చలో వేములవాడ కార్ల ర్యాలీకి సంబంధించిన సన్నాహక సమావేశంగా జరిగింది. ఈ సమావేశంలో మహేశ్వరం మండలంలోని మున్నూరు కాపులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని సంకల్పించారు.కార్యక్రమంలో అమీర్‌పేట్ కాపు సంఘం అధ్యక్షులు వాడికల పాండయ్య,ప్రధాన కార్యదర్శి ఆవుల కృష్ణ,ఉపాధ్యక్షులు వాడికల సిద్ధులు పాల్గొన్నారు.మహేశ్వరం మండలానికి చెందిన గాజుల శ్రీశైలం,వనంపల్లి శ్రావణ్,నాగుల సత్యం (కోళ్లపడకల గ్రామం), ఆవుల కుమార్, ఆవుల యాదయ్య,మద్దూరి చంద్రయ్య,ఇమ్మడి ప్రవీణ్ పటేల్,కంది శ్రీనివాస్,ఆవుల రమేష్,ఇలిటం బిక్షపతి,ఆకుల వీరి బాబు,గాజుల నరసింహ,వాడికల నరసింహ,రాఘవేందర్ తదితర మున్నూరు కాపు నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే మాధవరెడ్డిని కలిసిన వరంగల్ మార్కెట్ చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్లుఉమ్మడి వరంగల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్లు నర్సంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని మర్యాదపూర్వకంగా ఉమ్మడి వరంగల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ కలిశారు



## మిత్రుడికి చేయూత

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుతమతో పాటు చదువుకున్న మిత్రుడు ఆర్లప్ప అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని తనకు తాను నిల బడేలా చేయూతనందించారు. 1987-89 సంవత్సరంలో మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుకున్న అర్లప్ప ప్రస్తుతం అనారోగ్య సమస్యలు తలెత్తడంతో కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితిలో ఉన్నాడు. ఈ విషయం తెలుసుకున్న అతని మిత్రులు స్పందించి తమకు తోచిన విధంగా ఆర్థిక సాయం అందించారు.సుమారు ఒక లక్ష రూపాయల విలువచేసే చిల్లర కొట్టు సరుకులను అతనికి ఆనాటి కళాశాల ప్రిన్సిపాల్ కర్నాటి రామ్మోహన్ రావు చే అందించి అతనికి జీవన మార్గం చూపించారు. అర్లప్ప ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని ముఖ్యంగా మాధవరావు ప్రకాష్ రావూరి రాము బ్రహ్మం ల తోపాటు ఇతర మిత్రులు స్పందించి తన కాళ్ళ మీద తాను నిలబడేలా తన స్వగ్రామమైన బోనకల్ మండలం పెద్ద బీరవల్లిలో చిల్లర కొట్టు పెట్టుకునేందుకు అర్లప్ప కు సహకరించిన అందరికీ ఈ సందర్భంగా రామ్మోహన్ రావు అభినందనలు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు పడుతున్న తమ మిత్రుడు సంతోషంగా జీవనం సాగించాలని కోరుకుంటున్నామని ఆనాటి మిత్రులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## బిఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసికాంగ్రెస్ పార్టీలో చేరికలు



ప్రజా గొంతుక న్యూస్ నల్లబెల్లి నల్లబెల్లి గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ చెందిన 13 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిరు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## నీ భక్తులను ఆశీర్వదించు తల్లి

ఏనుగు చెరువు తండాలో.. ఘనంగా బోనాల పండుగ

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం



నియోజకవర్గం పెద్దపులి నాగారం ఏనుగు చెరువు తండా లో.. గ్రామదేవతలకు బోనాలు సమర్పించడం జరిగింది అమ్మవార్లకు పూజల అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ... ఈ సంవత్సరం వర్షాలు బాగా పడి రైతులు మంచిగా ఉండాలని ఆశీర్వదించాలని తల్లి అలాగే నిన్ను నమ్ముకుని వచ్చిన భక్తులను ఎల్లవేళలా నీ యొక్క ఆశీర్వాదం ఉండాలని ఏనుగు చెరువు తండా ప్రజలు గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు చిన్నల్లు పెద్దలు ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది



## ఘనంగా నాగిళ్ల వెంకట్ జన్మదిన వేడుకలు

షాద్ నగర్, జూన్ 19 (ప్రజా గొంతుక ప్రతినిధి):తెలంగాణ మట్టికి పుట్టిన విద్యాసేవకులు, కేశంపేట మండలం లోని,లింగం దన గ్రామపు గర్వకారణమైన ప్రవేట్ లెక్చరర్ నాగిళ్ల వెంకట్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం షాద్ నగర్‌లోని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యాలయంలో ఉత్సాహభరితంగా జరిగాయి.ఎప్పుడూ నవ్వుతూ, విద్యార్థులకు వెలుగుల బాట చూపించే వెంకట్‌కు ఈ రోజు మరపురాని జ్ఞాపకం. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి స్వయంగా పుష్పగుచ్ఛంతో స్వాగతించి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ:"నాగిళ్ల వెంకట్ విద్యారంగంలో చేసిన సేవలు అభినందనీయంగా ఉన్నాయి. యువతకు మార్గం చూపించే గొప్ప గురువు. ఇలాంటి మేధావులు సమాజానికి అవసరం. ఆయనకు దీర్ఘాయుష్షుతో కూడిన ఆరోగ్యకరమైన జీవితం ఉండాలని కోరుకుంటున్నా. భవిష్యత్తులో ఇంకా ఎక్కువ మందికి విద్యా వెలుగు పంచాలని ఆశిస్తున్నా," అన్నారు నాగిళ్ల వెంకట్ స్పందిస్తూ:"ఇంత గౌరవం ఇవ్వడం గర్వంగా ఉంది. మా విద్యారంగ సేవలకు ఇలా గుర్తింపు దొరకడం ఎంతో ఆనందంగా ఉంది. ఇది నాకు కొత్త జవాబుదారీతనాన్ని, ప్రోత్సాహాన్ని కలిగించింది. ఇంకా ఎన్నో సేవలు చేయాలనే నూతన శక్తి సంతరించుకుంది," అని ఉద్వేగంగా మాట్లాడారు.ఈ వేడుకలో బీజేపీ నేత మురళీధర్ రెడ్డి, రాజకీయ, సామాజిక ప్రముఖులు, విద్యార్థులు, మిత్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు. జన్మదిన వేడుకలు ఉత్సాహంగా, స్నేహపూర్వక వాతావరణంలో, ఓ కుటుంబ వేడుకలా సాగాయి.



## కల్వకోల్ గ్రామంలో... బోనాల జాతర

బక్కని రవి మాదిగ ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల్ ఇన్చార్జ్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామంలో.. కోట మైసమ్మ కట్ట మైసమ్మ బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి.. గ్రామదేవతలకు ప్రతి ఇంటి నుండి బోనాలు సమర్పించడం జరిగింది ఆ తల్లి ఆశీర్వాదం ఎల్లవేళలా గ్రామ ప్రజలు అందరి పైన ఉండాలని ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల్ ఇన్చార్జి బక్కని రవి మాదిగ మాట్లాడుతూ.. గ్రామ దేవతల ఆశీర్వాదం ప్రతి ఒక్కరి పై ఉండాలని అమ్మవార్లను వేడుకున్నట్టు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు




## ఏ బి ఏ పి ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు

ప్రజా గొంతుక న్యూస్, (జులై 20)సూర్యాపేట: అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పి కే మీనన్, జాతీయ అధ్యక్షులు కే అయ్యప్ప దాస్ లు అన్నారు.తమిళనాడు రాష్ట్రం లోని తిరువాణామలై లో జరుగుతున్నఅఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ సమావేశాలు, జాతీయ కమిటీ ఎన్నికలకూ సూర్యాపేట జిల్లా నుండి జిల్లా అధ్యక్షులు రంగు ముత్యంరాజు, రాష్ట్ర నాయకులు భూపతి శ్రీనివాస్ గౌడ్ ల ఆధ్వర్యంలో అరుణాచలం వెళ్లిన ప్రతినిధులు పాల్గొన్నారు.జూలై 19, 20 తేదీలలో జరిగే ఏ బి ఏ పి జనరల్ బాడీ సమావేశంలో కీలక అంశాలపై నిర్ణయాలు తీసుకోవడం, 2025 నుండి 2027 వరకు జాతీయ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. . అయ్యప్ప ధర్మ ప్రచార సభ ద్వారా అయ్యప్ప సేవకులముగా అయ్యప్ప తత్వం ను విస్తృతంగా ప్రచారం చేయాలని రాబోయే రోజులలో మరెన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించుటకు ఈ యొక్క సమావేశం దోహదపడుతుందని అన్నారు.. నారాయణతోడ్ దగ్గర సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన భవన నిర్మాణానికి, అన్నదానం నకు భక్తులు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా వ్యవస్థపాక అధ్యక్షులు పి కే మీనాన్ 90 వ జన్మదినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మనించారు.ఈ కార్యక్రమం లో జాతీయ అధ్యక్షులు బేతి తీర్మల్ రావు, కోర్డినేటర్ రాచర్ల రమేష్, రాష్ట్ర అధ్యక్షులు పుల్లంరాజు,

ఏ బి ఏ పి జిల్లా కార్యదర్శి కొత్తగట్టు యాదగిరి, కోశాధికారి మాశెట్టి నరేష్, కార్యవర్గ సభ్యులు కైరంకొండ రమేష్ తదితరులు ఉన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

సోమవారం 21 జులై 2025



## పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు సదవకాశం

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట/ ప్రతినిధి / రాజు యాదవ్ ప్రతి ఒక్కరు ఆత్మగౌరవంతో బ్రతకాలి అని గొప్ప సంకల్పంతో మన హుజురాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబు మేళ సోమవారం సిటీ సెంటర్ హుజరాబాద్ ఉదయం 10:00 నుండి సాయంత్రం 6 గంటల వరకు దాదాపు 70 కంపెనీలు మూడువేల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వజ్జ పెల్లి రాజు తెలియజేశారు ఈ సందర్భంగాఅవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొందాలని ఇంత మంచి అవకాశాన్ని మన హుజురాబాద్ నియోజకవర్గం అందిస్తున్న మన అందరికీ పెద్దన్న అయినటువంటికౌశిక్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు

# స్థానిక ఎన్నికల సమయంలో కాంగ్రెస్ కి షాక్

### రాజారం గ్రామం నుంచి 40కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ లోకి చేరికలు.

### అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పరామర్శలు, పలకరింపులు.

## గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే.

తిరుమలాయపాలెం ప్రజా గొంతుక జూలై 20.స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఇలకాలో. కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పరిధిలోని రాజారం గ్రామంలో కాంగ్రెస్ విడి. మాజీ ఎమ్మెల్యే. కందళ.ఉపేందర్ రెడ్డి





సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకునారు,తిరుమలాయపాలెం మండలం పరిధిలో.పలు గ్రామాలలో. కందాల ఉపేందర్ రెడ్డి. ఆదివారం పర్యటించారు. అనారోగ్యం.బాధపడుతున్న వారినీ పరామర్శించారు, అనంతరం రాజారాం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బాణాల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి 40 మంది కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ కండువాలు కప్పి కంధాళ సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.చివరి శ్వాస వరకు.పాలేరు ప్రజల కోసం పనిచేస్తానని. ప్రతి ఒక్క పేద ప్రజలకు అండగా నేను ఉంటానని భరోసా కల్పించారు.గత ఎన్నికల్లో పాలేరు ప్రజలు మోసపోయారు.అని అన్నారు.మట్టికి పోయిన్న ఇంటి మనిషి పోవాలి అంటారు. పాలేరు నియోజకవర్గం లో .పేదవారికి చిన్న సమస్యా కూడా తీరడం లేదు..అని. విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం లో.పార్టీలకి అథితం గా కూల మాత.బేధం లేకుండా . సంక్షేమ పథకాలు అందించాం.అని తెలిపారు... బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఎవరైనా బెదిరిస్తే తగిన మూల్యం. చెల్లించాల్సి వస్తుంది. హెచ్చరించారు. రాజారం గ్రామం నా అమ్మమ్మ ఊరు. ఇక్కడి ప్రజలు నా సొంత మనుషులు అని తెలిపారు.రానున్న స్థానిక ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ నీ గెలిపించాలి.అని కోరారు..ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు.అని.మీకు తోడుగా నేను ఉన్ననీ నా జీవితం పాలేరు ప్రజలకు అంకితం.అని తెలిపారు..పాలేరు ప్రజలు నాతోనే ఉన్నారు..వారికి తోడుగా నేను ఉంటా.అని భరోసా ఇచ్చారు,అనంతరం గ్రామాల్లో పలువురిని పలకరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న బోడ మంచ నాయక్ దేవరం దేవేందర్ రెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు కొప్పుల ఉపేందర్ రెడ్డి, కంధాళ క్రాంతి కుమార్,కోప్పుల మధుసూదన్ రెడ్డి పరికపల్లి చంద్రశేఖర్ రంగాపురం బాలకృష్ణ గౌడ్ ఆర్మీ రవి ఆలు దాసు ఆంజనేయులు బోడ బుజ్జి ఆలస్యం నాగేశ్వరరావు వంచర్ల సత్యనారాయణ రెడ్డి పుల్లూరు ప్రశాంత్ బానోత్ మల్లికార్జున్ బానోత్ మల్సూర్, మాజీ సర్పంచ్ నిమ్మల వెంకటరెడ్డి, నిమ్మల నర్సిరెడ్డి, తిప్పారెడ్డి లక్ష్మారెడ్డి, ఇందుర్తి శ్రీనివాసరెడ్డి, ఇందుర్తి రామ్ రెడ్డి, దొడ్డ స్టాలిన్ రెడ్డి,మట్టే సందీప్, మట్టే నాగరాజు, మట్టే మహేష్, మట్టే ఉపేందర్, కనకం గురుమూర్తి, మట్టే వీరస్వామి, మట్టే సత్యం,సంపంగి గణేష్, సంపంగి శ్రీనివాస్, మట్టే రాంబాబు, బొల్లికొండ శేఖర్, బొల్లికొండ రమేష్,మట్టే సుదర్శన్,బానోత్ శ్రీనివాస్,వీరబోయిన మౌనిక శ్రీనివాస్,అన్నం లింగారెడ్డి, గుండెబోయిన గంగయ్య, బాణాల మధుసూదన్ రెడ్డి వరిగడ్డి వీరన్న నిమ్మల హరీష్ పెద్ద గొల్ల లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒరిగిన విద్యుత్ స్తంభం



గొల్లపెల్లి 20జులై ప్రజా గొంతుక (గాజుల ప్రభాకర్)జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం లొత్తునూరు గ్రామంలో రహదారి పైఏర్పాటు చేసిన విద్యుత్ హైమాస్ లైట్ స్తంభాన్నిఆదివారం ఉదయం గుర్తుతెలియని వాహనంనియంత్రణ కోల్పోయి ఢీ కొట్టి పరారైంది.దీంతోవిద్యుత్ స్తంభం ఒక పక్కకు ఒరిగింది.వేకువ జామునకావడంతో పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్థులుపేర్కొన్నారు.విద్యుత్ శాఖ అధికారులు స్పందించిస్తంభాన్ని సరిచేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.దీని పై పోలీస్ లకు తెలిపినటు సమాచారం.

## బావ నాగిళ్ల వెంకట్‌కు జన్మదిన శుభాకాంక్షలు

### యువతకు మార్గదర్శి విద్యారంగంలో ఆదర్శంగా నిలిచిన వ్యక్తి





కేశంపేట, జూన్ 20(ప్రజా గొంతుక )కేశంపేట మండలం లింగం ధన గ్రామానికి చెందిన విద్యావంతుడు, ప్రైవేట్ లెక్చరర్, జిల్లా స్థాయి క్రీడాకారుడు, యువతకు స్ఫూర్తిగా నిలిచిన నాగిళ్ల వెంకట్ జన్మదినాన్ని పురస్కరించుకొని బావ రాజమోని రవీందర్ గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాజమోని రవీందర్ గౌడ్ మాట్లాడుతూ:"నాగిళ్ల వెంకట్ ఒక మాట అన్నాడంటే నిలబెట్టుకునే మనిషి. రాజకీయాల్లో స్పష్టత ఉన్న నాయకుడు. విద్యార్థులకు మార్గదర్శకుడు. యువతకు ప్రేరణ కలిగించే వ్యక్తిత్వం ఆయనది. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి.విద్యా, క్రీడా రంగాల్లో తనదైన ముద్ర వేసిన వెంకట్‌కి ఈ జన్మదినం ప్రత్యేకం.నిండు నూరేళ్ల పాటు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని శ్రీ హరిహర అయ్యప్ప స్వామిని ప్రార్థిస్తున్నాను," అని చెప్పారు. తన బావగా మాత్రమే కాక, ఒక మంచి వ్యక్తిగా, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన వెంకట్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.

## డిస్సీలో ఆర్ట్,క్రాఫ్ట్, మ్యూజిక్ పోస్టులు భర్తీ చేయాలి



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో డిఎడ్.బిఎడ్.కంప్లిట్ చేసిన నిరుద్యోగ బాధితురాలు చాకలి శ్వేతా పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాబోయే డిస్సీలో ఆర్ట్,క్రాఫ్ట్,మ్యూజిక్ ఉద్యోగాలను భర్తీ చేయాలని సూచించారు.అదేవిధంగా చాలా సంవత్సరాల నుంచి డిస్సీలో ఈ పోస్టులను ఏ ప్రభుత్వం భర్తీ చేయడం లేదన్నారు.లక్షలాది మంది నిరుద్యోగులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తయి చేశారు.రాబోయే డీఎస్సీలోనైనా ఆర్ట్,క్రాఫ్ట్,మ్యూజిక్ పోస్టులను ప్రభుత్వం స్పందించి ఈ పోస్టులను భర్తీ చేయాలని ఈచాకలి శ్వేతా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తు కోరినారు.

## ఎదుటి వ్యక్తి లేకుండా నిర్వహించిన ఎన్నిక అనేది చెల్లదు..



ప్రజా గొంతుక ప్రతినిధిమేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ నందు నూతనంగా ఏర్పడబోయే అధ్యక్ష ఎన్నికల కోసం గతంలోనే సన్నద్ధం కావడం జరిగినది .ఈ ఎన్నికలలో ఫైనల్ గా భుషి భగవంతు కాలనీ అధ్యక్షుడులుగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ ,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి ,13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదగిరి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ బుషి భగవంతుకు సాల్వకప్పి పెద్దల సమక్షంలో అధ్యక్షులు నియమించడం జరిగినది. ఈ విషయం గురించి సదర అభ్యర్థి గణేష్ తో ఎలాంటి ఎన్నికలు నిర్వహించకూడదని మాజీ మేయర్ అజయ్, నరసింహారెడ్డి స్వయంగా ఫోన్ చేసి చెప్పడం జరిగింది.ఈ విషయమై ఈరోజు సదరు అభ్యర్థి భగవంతుకుకి ఎలాంటి ఇన్ఫర్మేషన్ చెప్పకుండానే తనకు తానుగా ఎలక్షన్ నిర్ణయించుకొని నేనే అధ్యక్షనీ అని సదరు వ్యక్తి చిన్నం గణేశ్ ప్రవర్తిస్తున్నాడు . ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు కొండ శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి ఎలాంటి ఎన్నికలు లేకుండా ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ కాలనీ అధ్యక్షులు ఎన్నుకోవడం జరుగుతున్నది. ఈసారి కూడా పెద్దవాళ్లు ఎన్నికలు వద్దని చెప్పడంతో మేము వారికి మర్యాద ఇచ్చి వాళ్ళు ఎలా చెప్తే అలా అని చెప్పి వెయిట్ చేయడం జరిగినది. గతంలో రెండు సార్లు నాలుగు సంవత్సరాలు బిసి, రెండు సంవత్సరాలు, బిసి గా అధ్యక్షులు పనిచేయడం జరిగినది. ఈసారి ఒకసారి ఎస్సీలకు అవకాశం ఇవ్వాలని చెప్పడం జరిగినది. ఇవన్నీ ఏమి పట్టించుకోకుండా కావాలని వాళ్లకు వాళ్లే ఎలక్షన్ నిర్వహించుకొని మేమే అధ్యక్షులను ప్రకటించుకోవడం మేము ఎట్టి పరిస్థితుల్లో ఒప్పు కోము.కచ్చితంగా ఎలక్షన్ నిర్వహించాల్సిందే మేము కనుక ఎలక్షన్లో ఓడిన గెలిచిన దానికి ఏదైనా మేము కట్టుబడి ఉంటామని అందరం ఏకగ్రీవంగా చెబుతున్నాం. పెద్దవాళ్లు మహిళలు యువకులు పెద్దవాళ్లు ఏకపక్షంగా నిర్వహించిన ఈ ఎన్నిక ఖండిస్తున్నామని అన్నారు . కాలనీ ప్రధాన కార్యదర్శి కోరం నాగభూషణం మంచినీళ్ల శ్రీనివాస్ క్యాషియర్ మల్లపాక శంకర్ సోషల్ మీడియా శేఖర్ కాంత్ యూత్ అధ్యక్షులు శంకర్ శివ భీమ్ తదితరులు పాల్గొనడం జరిగినది



## ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల పండగ

ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండల కేంద్రంలో ఆదివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పెద్దమ్మ తల్లి కి బోనాలు సమర్పించారు ఈ కార్యక్రమం లో ముదిరాజ్ ఆడపడుచులు బోనాలతో పెద్దమ్మ తల్లికి భక్తి శ్రద్దలతో బోనం వండి ఊరేగింపు తో వెళ్ళి సమర్పించారు.ఆషాడ మాసం చివరి వారం కావడం తో వివిధ కుల సంఘు సభ్యులు పోచమ్మ తల్లి కి చెల్లించుకున్నారు.

## శ్రీ వశిష్ట ప్లే స్కూల్ లో ఘనంగా బోనాల పండగ



ప్రజా గొంతుక/మల్యాలమల్యాల శ్రీ వశిష్ట కిడ్స్ ప్లే స్కూల్ లో ఆషాడ మాసం పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులతో పోచమ్మ బోనాలు మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ని ప్రత్యేకంగా అలంకరిచి పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి బెల్లన్నం పరమాన్నం బెల్లం పుట్నాల తో నైవేద్యం సమర్పించారు. పిల్ల, పెద్దలు అర్యోగం గా ఉండాలి అని వర్షాలు మరియు పాడిపంటలు బాగా పండాలని పోచమ్మ తల్లి కి మ్రొక్కులు చెల్లిచుకున్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండంట్ ముదాం తిరుపతి ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.